THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 — సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd No. H 92

నంపుటి: 19 నంచిక: 42 ** హైద్రాబాద్, సోమవారం 14-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

రాజస్థాన్ ముఖ్యమంత్రిత్వంలో మార్పు ఉండదు

జైపూర్, ఫిబ్రవరి 18

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా కొంత కాలం వరకు ప్రస్తుత పదవిలోనే ఉంటారని చేసిన ప్రకటనతో ఊహాగానాలకు తెరపడినట్లయింది. అందువల్ల కొత్త నాయకుని ఎన్నికకై ఈనెల 15న జరుపదలచిన రాజస్థాన్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశము ఇక జరుగబోదు.

మార్చి 3వ వారం నుండి కేరళలో బియ్యం రేషన్ హెచ్చింపు

ఆంధ్ర, మద్రాసుల నుండే కేరళకు అదనముగా బియ్యం సరఫరా

అన్ని పట్టణాలలో మున్ముందు బియ్యం రేషన్ 198 గ్రామములకు తగ్గించే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

మార్చి మూడవ వారమునుండి కేరళలో బియ్యం రేషన్‌ను 140 నుండి 160 గ్రాములకు పెంచాలని ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షతన జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు. ఆహార మంత్రులు నిర్ణయించారు.

ఆహారాన్ని అఖిలభారత సమస్యగా పరిగణించే ఆహార ధాన్యాలను సమంగా పంచుకొనేలా ఆచరణరీత్యా తగు చర్యల తీసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ప్రధాని నేడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆహార మంత్రుల సమావేశాన్ని ప్రారంభించారు. ఏ రాష్ట్రం గూడా ముఖ్యముగా కొరతరాష్ట్రాలు తమకు చేయగలిగినంత సహాయాన్ని మిగులు రాష్ట్రాలు చేయడము లేదని భావించేలా చేయరాదని ఉన్న ధాన్యాన్ని మన సమంగా పంచుకోవాలని కోరారు.

ఆహారకొరత నివారణలో దాదాపు అన్నిరాష్ట్రాలు సహకార భావముతో వ్యవహరిస్తున్నాయని కాని బియ్యం పరిస్థితి మనకు చాలినంతగా అనగా కొరతరాష్ట్రాలఅవసరాలను పూర్తిగా తీర్చగలిగినంతగా లేదని అందువల్ల బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగించే రాష్ట్రాలకయి కొంత త్యాగాన్ని చేయడం అవసరమని ప్రధాని వివరించారు. కేరళలో పరిస్థితి ఎదుర్కొనుటకు అన్నిచర్యలు తీసుకొనాలన్నారు ప్రజలకు యథార్థ స్థితిగతుల వివరించి వారి విశ్వాసాన్ని సహకారాన్ని కోరాలన్నారు.

నేటి సమావేశానికి కేరళ గవర్నరు ఆంధ్ర గుజరాత్, జమ్మూ- కాశ్మీరు మధ్యప్రదేశ్, మద్రాసు,మయిసూరు, పంజాబ్ యు- పి-, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు యితర రాష్ట్రాల ఆహారమంత్రులు యీ సమావేశానికి హాజరయినారు- కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి శ్రీ జి. ఎల్- నందా ఆహార వ్యవసాయమంత్రి సి- సుబ్రహ్మణ్యం ఆర్థికమంత్రి శ్రీచిన్ చౌధురి ప్లానింగు మంత్రి ఆశోక్ మెహతా ఆహార వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి గోవిందమీనన్ ఈ సమావేశములో పాల్గొన్నారు.

ఈ సమావేశములో పూర్వపు దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించే ప్రతిపాదన చర్చకువచ్చింది కాని ఇది ఈ సంవత్సరములో లాభము లేదని ప్రస్తుతానికి ఏ రాష్ట్రాని కారాష్ట్రాన్ని ప్రత్యేక ఆహార మండలముగానే భావించాలని నిర్ణయించబడినది.

కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం ఈ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులకు తాము తీసుకున్న నిర్ణయాలనుతెలుపుతూ కేరళలో బియ్యం రేషన్‌ను 160 గ్రామములకు మార్చి మూడవ వారం నుండి పెంచనుండటానికి గల కారణం ఈ లోగా తగు నిల్వల ఏర్పరచుకొనాలని అందువల్లనే ఈ ఆలస్యమని వివరించారు. వెంటనే బియ్యం రేషన్ హెచ్చింపు సాధ్యము కాలేదన్నారు అన్ని రాష్ట్రాలుకృషి చేసి కేరళకు ఈహెచ్చింపును చేస్తున్నాయని స్వదేశంలో సేకరించే లేకపోయటి నుండి వచ్చే బియ్యాన్ని మొదలు కేరళలో బియ్యం రేషన్ హెచ్చింపు కైవంపడం జరుగుతుందన్నారు; రోజుకు మనిషి ఒక్కంటికి 40 ఔన్సులగోధుమ కాక ఈ బియ్యం కేరళ ప్రజలకుఇవ్వబడుతున్నది. కేరళకు ఈలెక్కనసెలకు 75 వేల టన్నుల బియ్యము కావాలి. దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించలేక పోవడానికి గల కారణము ఇప్పుడు గల రాష్ట్ర మండలాల రద్దు చేస్తే ఆహార ధాన్యాల సేకరణ క్లిష్టం కాగలదని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలిపారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. వచ్చే నవంబర్‌లో రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమైనప్పుడు తిరిగి ఈ అంశాన్ని ఆలోచించడమౌతుంది.

కంట్రోలు కమిషన్ సభ్యులతో కెనడా సంప్రదింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ కలుగజేసుకొని బియ్యాన్ సమస్యను పరిష్కరించుటకు సంప్రదింపులు ప్రారంభించేట్లు చేసేవిషయాన్ని కెనడా హైకమీషనర్ రోలండ్ మెషినర్ భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ బి.కె కపూరును కలుసుకున్నారు కంట్రోలు కమిషనర్ మూడవ సభ్యురాలయిన పోలెండును కూడా కెనడా సంప్రదించినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ తన పరిమిత బాధ్యతలదృష్ట్యా బియన్ నామ్ సమస్యా పరిష్కారంలో మధ్యవర్తిగావ్యవహరించజాలదని ఢిల్లీలోని అభిజ్ఞవర్గాల వారంటున్నారు.

చైనాతో సంప్రదింపులకు సిద్ధమే కాని దాని ధోరణి వగారాలి

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

దేశం చాలా క్లిష్టమైన ఆర్థిక స్థితిని ఎదుర్కొంటున్నదని ఇది కొత్త కార్యక్రమాలను ప్రారంభించడానికి అదను కాదని ఉన్న కార్యక్రమాలనే సమర్థంగా అమలు జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కోరారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ముందు ఏర్పాటు చేయబడిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో ప్రసంగిస్తూ ప్రధాని పరిపాలనలోను జాతి జీవనపు అన్ని రంగాలలోను ఎక్కువ సమర్థతను పొదుపును సాధించాలన్నారు పరిస్థితులను తాము ఎదుర్కొనాలని ప్రజలను ఎదుర్కొనేలా చేయాలని కోరారు. ఏదో ఇంద్రజాలంలా పరిస్థితులను తృటిలో మార్చివేసి ప్రజలకు వలసిన సౌకర్యాలను కల్పించడం సాధ్యం కాలేదన్నారు

సమర్థతను పొదుపును ప్రభుత్వ శాఖలలోను ఇతరరంగాను సాధించడం కన్నా సాధించాలని మాటలు చెప్పడం చాలా సులువు, వీనిని సాధించడంలో ఒక్క అడుగు ముందుకు వేసినా అది గొప్ప విషయమేనన్నారు వీరు.

శ్రీమతి గాంధి తమ 35 నిముషాల ప్రసంగములో ఎక్కువగా ఆహార సమస్యనే వివరించారు- ప్రజలకు యదార్థ స్థితిని తెలిపి వారిని ఆర్థికరించేలా చేయడమనే గురుతర బాధ్యత పార్టీ సభ్యులపై ఉన్నదన్నారు ప్రధాని- కాస్మెంటు ప్రకటనను అమలు పరచి మనము గౌరవించగలమన్నారు.

చైనా నిష్క్రమణం ప్రస్తావిస్తూ చైనా ప్రస్తుత ధోరణిని మార్చుకోవాలని హెచ్చరింపు లేఖలు వ్రాస్తూ పోయినందున సంప్రదింపులకు అనువగు వాతావరణము ఉండలేదని అది గ్రహించాలని శ్రీమతి గాంధి అన్నారు. దేశ రక్షణ కృషిని ఏమాత్రం సడలించడం జరుగలేదని వివరించారు. తాము తమకు అప్పగించిన బాధ్యతకు కొత్త వారమనీ పార్టీ సభ్యులందరి సహాయ సహకారాలు తమకు అవసరమని తెలిపారు.

భూగర్భ అణ్వాయుధ పరీక్ష

ఉప్సలా, ఫిబ్రవరి 18

మధ్య ఆసియాలో భూగర్భ అణ్వాయుధ పరీక్ష జరిగినట్లుల ఉప్సల సీస్మోలాజికల్ ఇన్‌స్టిట్యూటు నేడు కిరాస్తు చేసింది- నేటి పేలుడు చాలా శక్తిమంతమైనదని ఈఇన్‌స్టిట్యూటు అధిపతి డాక్టరు మార్కుస్‌బాక్ తెలిపారు.

వారానికి మరోపూట భోజనం బంద్

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ఇప్పటివరకు ప్రతి సోమవారము సాయంత్రం భోజనాన్ని మానుకొనడం చాలదని వారానికి మరోపూట ప్రజలు భోజనాన్ని మాను కొనేలా చేయాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కోరినదని నేడు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు

వియత్నామ్‌లో అమెరికా విధానాలు

ప్రపంచ చర్చల సంఘ కార్యదర్శి హెచ్చరిక

జెనీవా, ఫిబ్రవరి 18

వియత్నామ్‌లో యు- యస్- సైనిక విజయమువల్ల అది పరిష్కరించే వాగ్వివాదాలు ఉత్పన్నమవుతాయని ప్రపంచ చర్చల సంస్థ కార్యదర్శిగా ఎన్నికయినడాక్టరు యూజిన్ కారన్ బ్లేక్ ఇచ్చటఅన్నారు

వియత్నామ్ యుద్ధములో నిమగ్నమయిన జాతుల అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ బాగా అభివృద్ధిచెందని ఒక ఆసియా జాతిపై ధరికూడా అతిగా అభివృద్ధి పొందినట్టి పాశ్చాత్య జాతికి చెందిన వారను అమెరికన్‌లు విమానదాడులు జరుపుతూ ఉండటాన్ని ఆసియాలో అమెరికాఅంటే పడనివారు బాగా విరోధించుకొని అమెరికా పయి ద్వేషాన్ని సజ్జ్వలింప చేయగలరన్నారు- వియత్నామ్ యుద్ధం యు. యస్- ఆశించినదానికన్నా భిన్న ఫలితాలను పరిణామాలను ఇవ్వగలదని వీరు హెచ్చరించారు.

కరీంనగరు జిల్లాలోని 3 తాలూకాలలో కాటకస్థితి

శిస్తు రెమిషను, ఇతర సహాయతాచర్యల అమలు

కరీంనగర్, ఫిబ్రవరి 18

ఈ సంవత్సరము వర్షాలు సరిగా కురవక కరీం నగరుజిల్లాలోని జగిత్యాల, సుల్తానాబాదు, మంథిని తాలూకాలు మరో 42 గ్రామాలలో కాటక పరిస్థితులు ఏర్పడినవని జిల్లాకలెక్టరు సి. బి. రావు తెలిపారు.

నాలుగు అణాలకన్నా తక్కువ పంట పండిన ప్రాంతాలలో పూర్తి శిస్తు రెమిషన్ ఇవ్వబడినది. నాలుగు నుండి ఆరుఅణాలపంట దిగుబడిఅయిన ప్రాంతాలకు సగము శిస్తు రెమిషన్ ఇవ్వబడినది. ఈశిస్తు రెమిషన్ మొత్తం రూ- 5 61 లక్షలు-

చిన్ననీటి వనరులు రోడ్డుమరమ్మతు వంటి పనులకుగాను రూ- 50వేలు కాటక నివారణ పథకము కింద మంజూరు చేయబడినవి- రూ-75 వేలు మంచినీటి బావుల మరమ్మతుకు రూ- 1లక్ష విత్తనాలకై తకావి ఋణాల కింద ఇవ్వబడినవి-

కరీంనగరుజిల్లాలో 7449 టన్నుల బియ్యము 1231 టన్నుల మొక్కజొన్న 50 టన్నుల జొన్నలు నిల్వ ఉన్నాయని కలెక్టరు తెలిపారు. ప్రతి నెలా ఈజిల్లాకు ప్రభుత్వము 800 టన్నుల గోధుమ 291 టన్నుల పంచదారను 125 క్వింటల్‌ల కందిపప్పును 25 క్వింటల్‌ల పిండిని 100 క్వింటల్‌ల మైదాను అలాటు చేస్తున్నది- తెలంగాణాకుండి పైబాబా5కు 8200 క్వింటల్‌ల బియ్యము సరఫరా చేయబడినవి- ఇవిగాక కిరసనాయిలు నెలలో నిజామాబాద్ జిల్లాకు 250 కిలో లీ మొద్దు బియ్యము పంపబడినవి- ఈనెల 250 క్వింటల్‌ల సన్న బియ్యాన్ని ఆదిలాబాదుజిల్లాకు రవాణా చేస్తున్నారు. ఈజిల్లాలోని పేద మారెట్లు కేంద్రాలను కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, జగిత్యాల, కోరుట్లా, మెట్టపల్లి, చేముల వాడలకు సెప్టెంబరునుండి కిరసనాయిలు నెల ఇవ్వరి వారకు 72848 క్వింటల్‌ల వడ్లు 45662 క్వింటల్‌ల మొక్కజొన్న 48977 క్వింటల్‌ల జొన్నలు వచ్చాయి-

---

రాష్ట్రపతి అస్సాం పర్యటన

ఫిబ్రవరి 23 నుండి మూడు దినాలు

కలకత్తా, ఫిబ్ర 18

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి-పి- చాలిహా నేడిక్కడనిలేఖరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుండి మూడు రోజులపాటు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అస్సాంలో పర్యటించనున్నట్లు ప్రకటించారు.

షిల్లాంగ్‌లో కాంగ్రెసు మహాసభలకు హాజరై తిరిగి వెళ్ళుతూ శ్రీ చాలిహా ఇక్కడ ఆగారు.

ఇటీవలి నాగ విప్లవకారుల విధ్వంసక చర్యలన్నిటి గురించి ప్రస్తావిస్తూ శ్రీ చాలిహా వీటికి అజ్ఞాత నాగవాయకుల ఆమోదంఉన్నదని కానుమాత్రం అనుకోవడంలేదని అన్నారు.

మార్చి 12న రాష్ట్రపతి తిరుపతి యాత్రి

తిరుపతి, ఫిబ్రవరి 18

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మార్చినెల 12వతేదీన తిరుపతి విస్తారు శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల భవనాల శాయన ప్రారంభోత్సవం జరుపుతారు-

ఆయన ఈసందర్భముగా శ్రీ వేంకటేశ్వరుని సందర్శించుకుంటారుకూడా.

పోలీసుపార్టీ,నాగవిద్రోహుల మధ్య ఘర్షణ

ఇంఫాల్, ఫిబ్ర 18

బర్మా సరిహద్దుకగల మణిపూర్‌లోని ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లోని నామ్‌బామి ఖులెస్‌వద్ద ఒక క్యాంపు సమీపములో పోలీసుపార్టీకి నాగవిద్రోహులకు నిన్నజరిగిన కాల్పులలో నాగులు తీవ్రంగా నష్టపోయారని విశ్వసనీయముగా తెలుస్తున్నది.

గస్తీ పోలీసు బృందంలోని ఇద్దరికి స్వల్పంగా తుపాకి గుండు దెబ్బలు తగిలాయి. గట్టున్నరనేపు ఉభయపక్షాలు కాల్పులుజరుపుకున్నాయి. దుండగులు ఈ పోరాటం తరువాత గాయపడిన చనిపోయిన తమవారిని తీసుకొని అడవులలోనికి పారిపోయారు.

ఈమధ్య తారాంగ్‌వద్ద నాగులగ్రామాల తగులబెట్టుటకు బాధ్యులగు కొందరిని అరెస్టు చేయుటకు సాయుధ పోలీసుపార్టీ నిన్న నాంబామిఖులెస్‌కు వెళ్ళగా నాగదుండగులుసమీపక్యాంపు నుండి వారిపై దాడిచేశారు. రెండుగుళాలవాన్నపు ఫిరంగులను, తేలికరకపు మరతుపాకులను రైఫిళ్ళను నాగులు ఉపయోగించారు.

సాయుధ పోలీసు బృందం తర్వాత ఆ క్యాంపును స్వాధీన పరచుకున్నది. గడచిన కొన్ని వారాలనుండి ఈప్రాంతములో నాగదుండగులు ప్రభుత్వానికి విశ్వాస పాత్రముగా ఉండే నాగులగ్రామాలను తగులపెడుతూ బలవంతముగా వారినుండి డబ్బును వసూలు చేస్తున్నారు.

వరంగల్ కాకతీయ కళాశాల

వ్యాపార కళాశాల కాదని మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు వివరణ

వరంగల్, ఫిబ్ర 18

విద్యాలయాలు తీసుకొని చేయకొనే వ్యాపారకళాశాలలవంటి కళాశాలగా కాకతీయ వైద్య కళాశాలను జమకట్టడము సరికాదని అట్టి అభిప్రాయం ఎవరికయినా ఏంటే దానిని తొలగించుకోవాలని రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా॥ ఎ. టి. ఎం. అబ్దుల్ ఖాదర్ నిన్న ఇచ్చట తెలిపారు

కాకతీయ కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ డా॥ ఖాదర్ క్యాప్ సేషన్ చెల్లించే విద్యార్థులలో మెరిటునుబట్టే ఈ కళాశాలలో ప్రవేశము ఇవ్వబడుతుందని మెరిట్ లేని వారికి అడ్మిషన్ ఇవ్వబడదని ఈ విధముగా వసూలుచేసే ధనం కళాశాల అభివృద్ధికి ఉపయోగింపబడుతుందని అన్నారు. ఈకళాశాల ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాయిలో ఉన్నదని వానికి ఏమాత్రం తీసిపోదని అన్నారు.

తూర్పు జర్మనీనుండి అమోనియం సల్ఫేట్ దిగుమతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

ఈ సంవత్సరం జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లికునుండి 42 వేల టన్నుల అమోనియం సల్ఫేటును దిగుమతి చేసుకొనడానికి కాంట్రాక్టుమీదసంతకాలు రిగాయి.

అనంతపురం జిల్లాకు విద్యుత్ సరఫరా

ట్రాన్స్‌మిషన్ లైనుకు రేపు ప్రారంభోత్సవం

అనంతపూర్, ఫిబ్రవరి 18

మైసూర్ రాష్ట్రములోని గోరిబిందూర్ నుండి హిందూపూర్ ఆంధ్ర ప్రదేశ్) వరకు వేయబడిన 66 కిలోవాట్లు విద్యుచ్ఛక్తి లైన్‌కు ఈనెల15న హిందూపూర్‌లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుచైర్మన్ శ్రీ కె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేశారు.

మైసూర్ రాష్ట్రంలోని శరావతి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టునుండి అందుమేరా వాట్ల విద్యుచ్ఛక్తి ఈ లైనుద్వారా సరఫరా అవుతుంది. ఈ విద్యుచ్ఛక్తి వల్ల అనంతపురం జిల్లాయొక్క విద్యుచ్ఛక్తి సమస్య కొంతమేరకు పరిష్కృతంఅవుతుంది. ఈ లైనుద్వారాహిందూపురమే కాక పెనుకొండ ధర్మవరం గూటి తాడిపత్రిలకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ జిల్లాలోని మొత్తము 692 గ్రామాలలో 328 గ్రామాలకు ఈ లైనువల్ల విద్యుచ్ఛక్తి సరఫరా యే అవకాశం కలదు.

వరంగల్‌లో లోకల్ కాల్ మీటరింగ్ సిస్టమ్

వరంగల్, ఫిబ్రవరి 18

వరంగల్ పట్టణాలో లోకల్ కాల్ మీటరింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టే ఆవశ్యకత కలదు ఈ పద్ధతిలల్ల కాల్‌కు 15 పైసల చొప్పున చార్జి చేస్తారు. ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్స్ డైరెక్టర్ ఎస్. కె ధండార్పాలె ఇచ్చట ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. ఈ జిల్లాలో టెలిఫోన్ సర్వీస్ అభివృద్ధి వరచబడుతుందని ప్రజల అవసరాలు తీరగలవని అన్నారు.

చిత్తూరు జిల్లాలో ఒకరి హత్య

హైద్రాబాద్, ఫిబ్ర 18

చిత్తూరుజిల్లా అల్లవారి పాలెంలో పదహారుగురు గత బుధవారం ఒకనిని కొట్టిచంపారు. ఈదాడిదారులు పలా

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెటు సమావేశం

హైద్రాబాద్, ఫిబ్ర 18

ఆంధ్రప్రదేశ్ శాసనసభబడ్జెట్ సమావేశము ఫిబ్రవరి 14 వ తేదీ పగలు 3 గంటలకు ప్రారంభమవుతుంది.

కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి ఆంధ్ర ప్రదేశ్ దుకాణాలు, వ్యాపారసంస్థలబిల్లు 1963 జాయింటు సెలక్టుకమిటీ చైర్‌మన్ కమిటీ రిపోర్టును సభకు అందచేస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) ఇనాముల బిల్లు 1965 ఆంధ్ర ప్రదేశ్ సహకార బిల్లు. 1965 ఆంధ్ర ప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తి మరియు పశువులు) మార్కెట్ల బిల్లు 1965 పై తమ కమిటీ రిపోర్టుల అందచేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి మృతిపట్ల సంతాపతీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. అతర్వాత సభ శ్రీ శాస్త్రిజీ పక్ష చిహ్నముగా సమావేశాన్ని వాయిదావేస్తుంది.

కిన్నెరసాని, కొత్తగూడెం ధర్మల్ ప్రాజెక్టులు

ఖమ్మం, ఫిబ్ర 18

అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకు బృందం ఇటీవల కిన్నెరసాని ప్రాజెక్టు మరియు కొత్తగూడెం ధర్మల్ పవర్ ప్రాజెక్టును చూచారు. వీరి పెంట ప్రాజెక్టులకు చీఫ్ ఇంజనీర్లు ఇద్దరు ఉండి ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని సాకల్యంగా తెలిపారు.

వ్యాధుల నిరోధం, జనాభా అదుపు రెండూ నేటి ఆవశ్యకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

వ్యాధుల నిరోధానికి జనాభా పెరుగుదల నిరోధానికి కలిపి ఉద్యమాన్ని ప్రారంభించాలని కేంద్ర విద్యామంత్రి ఎం. సి. చాగ్లా నేడు పిలుపునిచ్చారు.

ఇండియన్ అకాడమీఆఫ్ మెడికల్ సైన్సెస్ వార్షిక స్నాతకోత్సవములో ప్రసంగిస్తూ వ్యాధుల నిరోధము వల్ల మరణాల రేటు తగ్గుతూ జనాభా ఒకవైపు తీవ్రంగా పెరుగుతూ ఉంటే పరిస్థితులు ఇలా ఏమవుతాయన్నారు- జనాభాను అదుపు చేయడానికి గర్భనిరోధాలతోనేవో ఇతరచర్యలను అలోచించడం అవసరమవుతున్నదన్నారు వీరు-

ఈ జంట సమస్యను వైద్యవృత్తిలో ఉన్నవారు పరిష్కరించుటకు తీవ్రకృషి చేయాలని లేకపోతే దేశం ఎదుర్కొనే ఇతర సమస్యల పరిష్కారానికి చేసే కృషి వ్యర్థంకాగలదని శ్రీ చాగ్లాఅన్నారు.

సరోజినీఆస్పత్రిముందు భారత కోకిల కాంస్య విగ్రహప్రతిష్ఠ

జన్మదినోత్సవ సభలో

ఎం. ఎస్. సుబ్బులక్ష్మీదంపతులచే 5 వేలు విరాళం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

సరోజినీదేవి నేత్ర చికిత్సాలయంలో స్వర్గీయ సరోజినీ నాయుడు 87వ జన్మదినోత్సవం జరుపబడినది. దీనికి ప్రత్యేకాహ్వానం పై ప్రముఖ గాయకురాలు శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి వచ్చారు సరోజినీదేవికి అభిమాన పాత్రమైనమీరాభజనగీతం హరిఅనన్కి గానంఅవాక్"ను శ్రీమతిసుబ్బులక్ష్మి చేశారు.

సరోజినీదేవి అస్పత్రి ఎదురుగా సరోజినీ నాయుడు కాంస్య విగ్రహ ప్రతిష్ఠ నిమిత్తం శ్రీమతి సుబ్బులక్ష్మి దంపతులు రూ. 5వేల విరాళాన్ని ప్రకటించారు కూడా.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కవయిత్రి, రాజకీయనేతగా శ్రీమతి సరోజినీ నాయుడు ప్రతిభను ఉగ్గడించారు.

గుజరాత్ మాజీ గవర్నర్ నవాబ్ మెహదీనవాజ్‌జంగు స్వర్గీయ సరోజినీదేవి జీవితఘట్టాలనేకం పేర్కొన్నారు. ఆయనకు జాన్జిబార్ దంపతులు హైదరాబాదు వచ్చినప్పుడు ఆమె నగరంలో తొలిబాలికల పాఠశాలను వారిచే స్థాపించేలేసిన విషయం ఆయన ప్రస్తావించారు.

సరోజినీ అనుపత్రి సూపరింటెండెంటు డా॥ పి. శివారెడ్డి అనుపత్రి ఎదుట సరోజినీదేవి కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు 25వేల రూపాయల అంచనా వేయబడిందని నిధులసేకరణకు నవాబ్ మెహదీనవాజ్‌జంగు అధ్యక్షతన కమిటీ ఏర్పాటుయినదని ప్రస్తావించారు

కుమారి నంది సరోజిని కవితను పఠించారు. ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి గౌతమమ్మ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగులకు మిఠాయి

ఆర్థిక ప్రగతికై సృజనాత్మక శక్తి హెచ్చింపు

తదను గుణంగా విద్యావ్యవస్థ సంస్కరింప బడాలని శ్రీ వేంకటేశ్వరయూనివర్సిటీలో ప్రొ॥ ధాకర్ స్నాతకోపన్యాసం

తిరుపతి, ఫిబ్రవరి 12

మానవజీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ, అన్ని స్థాయిలలోనూ, ఔన్నత్యసాధన పరమోద్దేశమనీ, సాంఘిక, ఆర్థిక పురోభివృద్ధికి అతి ప్రధానమైన సృజనాత్మక శక్తి, దానిలోనుంచే పుట్టుకొస్తుందనీ, మన విద్యావ్యవస్థను సంస్కరించి, తగు మార్పులుచేసి, సృజనాత్మకశక్తి పెంపొందించడానికి కృషిజరగాలనీ, ప్రముఖ శాస్త్రవేత్త, సత్యసాయి ప్రొఫెసర్ యం.యస్. ధాకర్ యివాళ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయస్నాతకోత్సవ సందర్భంలో, ఉపన్యసిస్తూ ఉద్ఘాటించారు.

విమర్శనాదృష్టితోవిషయాలనవగాహన, భవిష్యత్ పరిస్థితులను ఊహించే శక్తి, ధైర్యంతో అవసరమైన చర్యలు అమలుజరపడం మొదలైన మార్పులు జరగాలనీ, విద్యారంగంలో ఉన్నత స్థాయి, సృజనాత్మక శక్తి, వాటిని గురించి తల్లుకున్నంత మాత్రాన చేకూరదనీ, విద్యారంగం లక్ష్యాలను సవరించి,తగు మార్పులకనుగుణముగా అతిముఖ్యమని, కూడా శ్రీ ధాకర్ అన్నారు.

నేటి కళాశాలలు, పాఠశాలలు, శాసనులను, కొత్త విషయాలను కనుగొనగలిగినవారినీ, వదివడిగా అరుగుతున్న సాంఘికమార్పులను అలవాటు చేసుకొని, వివేకంతో వ్యవహరించగల వారినీ తయారుచేయాలి. విజ్ఞాన బోధకులైన అధ్యాపకులు శాసనుల మనస్తత్వాన్ని కూడా గమనించగలగాలి. అని శ్రీ ధాకర్ ఉద్బోధించారు.

ఆయన తమ ప్రసంగములో యింకా ఇలా అన్నారు:-

"విద్యా లక్ష్యాలలో తలపెట్టనున్న మార్పులలో, శోధన పద్ధతులలోనూ పాఠ్యాంశాలలోనూ, మే దా శక్తి గుర్తించి, సమర్థులను మరింపుచేసే విషయంలోనూ మార్పులు అత్యవసరం, అంటే విద్యావ్యవస్థను శాశ్వతమైన పునర్నిర్మించాలన్నమాట లేకపోతే పరిస్థితి తారుమారై పోయే ప్రమాదం వుందని ఆయన హెచ్చరించారు.విద్యా పునర్నిర్మాణవ్యవహారాల సంఘం ఈవిషయాలన్నింటినీ కూలంకషంగా పరిశీలించి, విద్యారంగములో సృజనాత్మకశక్తి, ప్రావీణ్యాన్ని పెంపొందించ డానికి సమగ్రమైన కార్యక్రమాలను రూపొందించ గలదని డా॥ ధాకర్ తెలిపారు.

"మేధావంతులను [illegible] బుదంపు చేయగలసామర్థ్యం మనవిద్యా పద్ధతులకు వున్నదా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. ఇంతవరకూ, విద్యావిస్తరణకే మన దృష్టిని కేంద్రీకరించడము వల్ల, ఈముఖ్యాంశాన్ని నిర్లక్ష్యంచడం జరిగింది. తెలివితేటలు గల విద్యార్థులను పరీక్షించి, వారి విద్య, శిక్షణల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడానికి అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ యివ్వాలి. విద్యాసక్తి గలవారిని గల యిబ్బందులను తొలగించి, అట్టి వారు మంచి విద్యా సంస్థలలో చేరడానికి అవకాశాలు ఏర్పడేటట్లు స్కాలరు షిప్పులు యివ్వాలనీ, యీ పద్ధతిని అనుసరిస్తే మేధావంతులైనవారిని ఎంచుకొని, అనేక సత్ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు.

విద్యా రంగములో, ముఖ్యముగా దిగువ దశలలో భారీ ఎత్తున స్కాలరు షిప్పులు, స్టయిపెండులు యిచ్చి, మేధావంతులయిన వారికి విద్యాశిక్షణ యిచ్చే విషయం పట్ల మన దేశములో యింతవరకూ శ్రద్ధ వహించకపోవడం దురదృష్టకరమనీ, 1960 - 61 లో విద్యార్థుల్లో నూటికి ఒక వంతు మంది ప్రాథమిక పాఠశాలల్లోనూ, నూటికి 5.6 వంతుల మంది సెకండరీపాఠశాలల్లోనూ, చేరడం జరిగిందనీ, విద్యార్థులలో నూటికి 17 వంతుల మందికి మాత్రమే స్కాలరు షిప్పులు లభిస్తున్నాయనీ, యీ స్కాలరు షిప్పుల కింద యిచ్చే మొత్తాలు మరీ తోచనీయంగా వున్నాయనీ. సాలుకు వరుసగా రు. 88, రు. 115 రు. 886లభిస్తున్నాయనీ ఆయన చెప్పారు. ప్రతి యువకుడు తాను కోరినంతవరకూ చదువుకోడానికి అవకాశాలు కల్పిస్తూ స్కాలరు షిప్పుల కార్యక్రమము మొత్తాన్ని జాతీయ దృష్టిలో పరిశీలించాలని డా॥ ధాకర్ కోరారు.

సాహిత్యం, ఇతిహాసాది విషయాలలో 1963 64 లో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం చేసినవారు నూరింట 57వంతులు. విజ్ఞానశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం చేసిన వారు నూరింట 28 8వంతులు. ఇంజినీరింగు, సాంకేతికవిజ్ఞానాలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం లేదా పరిశోధనలు సాగించినవారు సరుసగా నూరింట 2.8వంతులూ. 2 7 వంతులూను. మిటనులో విజ్ఞానశాస్త్రాలూ వినియుక్త విజ్ఞానశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్ రంగంలో సౌకర్యాలను విస్తృతపరిచేందుకు మనం ఎంత తక్కువ ప్రాధాన్యమిస్తున్నామో తెలుస్తోంది. అందుకే దాదాపు వచ్చే దశాబ్దాలలోనయినా మన దేశములో పోస్టుగ్రాడ్యుయేట్ రంగంలో విజ్ఞాన శాస్త్రాలూ, వినియుక్త విజ్ఞానశాస్త్రాలలో సౌకర్యాలను విస్తృతపరచడం అవసరం అని ప్రొఫెసర్ ఎమ్ ఎస్. ధాకర్ ప్రతిపాదించారు.

అనుబంధకళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేట్ రంగంలో విద్యాప్రమాణాలను మెరుగుపరిచే విషయమై కూడా శ్రద్ధవహించాలని ఉద్బోధిస్తూ ప్రొ॥ ధాకర్ భారతదేశంలో 1968-64లో ఎమ్ ఎ తరగతులలో విద్యార్థులసంఖ్య 88,271. వారిలో 24,579 మంది విశ్వవిద్యాలయాలలోని విద్యాశాఖలలోనూ తక్కిన18,691మంది అనుబంధ కళాశాలలలోనూ విద్యాభ్యాసం చేశారు. అదే యేడాది ఎమ్ ఎస్.సి. తరగతులలో విద్యార్థులసంఖ్య17వేలు వారిలో 9 824 మంది విద్యార్థులు అనుబంధకళాశాలల్లోనూవిద్యాభ్యాసం చేశారు. దీనినిబట్టి అనుబంధ కళాశాలలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసం చేస్తున్నవారు నూరింట నుమారు 42వంతులవరకూ వున్నారని తెలుస్తోంది. అందువల్ల పరిశోధనాలయ సౌకర్యాలూ, సమర్థులయిన అధ్యాపకులూ దీని అనుబంధకళాశాలలను అభివృద్ధిచేసే విషయమై శ్రద్ధ వహించాలని వివరించారు.

1961మార్చిలో భారత జనాభా 43కోట్ల 90లక్షలు. ఇది బ్రిటను జనాభాకు 8రెట్లు. అమెరికా జనాభాకు 2న్నర రెట్లు, సోవియట్ రష్యా జనాభాకు సుమారు రెండు రెట్లు ఇక తలసరి ఆదాయం కూడా అమూడు దేశాలలోనూ భారతదేశంలోకన్న చాలా హెచ్చుగావుంది. బ్రిటన్‌లో తలసరి ఆదాయం భారతదేశములో కంటే 16రెట్లు అమెరికాలో సుమారు 88రెట్లూ, సోవియట్ రష్యాలో 10రెట్లూ వుంది. అంగబలం మనకు హెచ్చుగావున్నా, ఆర్థిక బలాన్ని మనం పెంపొందించుకోలేకపోతున్నాం అని ఆయన విమర్శించారు.

భారతదేశానికి తగినంతగా ముడిపదార్థాలూ, ఇంధన వనరులూవున్నా ఆర్థికరంగంలో గణనీయమైన ప్రగతి సాధించుకోలేక పోవడానికి కారణం సుశిక్షితులైన నిబ్బంది లేకపోవడమేనని, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాలలో అభ్యుదయాన్ని సాధిస్తే, అది కొరతను నివారించవచ్చుననీ, త్వరిత గతిని ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని డాక్టర్ ఉద్ఘాటించారు. సృజనాత్మక కృషిసాగించి సమకూ, దేశానికి

2 ముంది సభ్యులుగల నిక్కం ప్రతినిధివర్గం ఈనెల 10వ తేదీన రాష్ట్రపతి సమాధార రవాణాశాఖ మంత్రి శ్రీ బి- వి- గురుమూర్తిని కలసింది.

త్వరలో చెరకు ధర పెరిగే సూచన

మీరట్, ఫిబ్ర 18

చెరకు ధరను పెంచటానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు నిశ్చయనీయముగా తెలుస్తున్నది.

ప్రస్తుతం వంచదార మిల్లులు మణుగు చెరకుకు 2 రూపాయలు చెల్లిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు (ఉధరను పెంచి) మణుగు చెరకు రు. 2-45. రు. 2-50 ల మధ్య ధరకును నిర్ణయించవలసిందిగా కేంద్రాన్ని కోరటం జరిగిందని, త్వరలో కేంద్రము ఈ విషయంగా ప్రకటన చేయగలదని భావించబడుతున్నది.

(యు-పి-యస్)

....

కుస్తాపురంలో రుద్రయాగం

నిజామాబాదు, ఫిబ్ర 18

దక్షిణకాశి క్షేత్రముగా విరాజిల్లుతున్న కుశకర్షణ (కుస్తాపురం) క్షేత్రమందు గోదావరి తటమున వేంచేసిన శ్రీ రామేశ్వరస్వామికి రుద్రాభిషేకం 121మంది ఋత్విక్కులతో 11 రోజులు జరుపబడును. కార్యక్రమము ఫిబ్రవరి 11 నుంచి 20వరకు కొనసాగుతున్నది.

గల్లంతైన విమానం కోసం గాలింపు ప్రస్తుతం మానివేత

తిరిగి ఏప్రిల్‌లో ప్రారంభించడం వీలవుతుందట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

వాతావరణ పరిస్థితులు బాగుగా లేకందున బరిహాల్ కనుమవద్ద గల్లంతయిన ఐ-ఎ-సి- విమానము కొరకు గాలింపు చర్యలనుకట్టి పెట్టారు. వాతావరణం బాగుపడిన తర్వాత భూమార్గముగా వెదికే బృందాలు మళ్ళీ పని ప్రారంభించగలవని తెలుసున్నది. సైనిక బృందాల గాలింపు కూడాఆపివేయబడగలదట.

ఏప్రిల్ నెలలోగాని మళ్ళీ ఈవిమానానికై గాలింపు ప్రారంభం అయ్యే అవ్యే వీలుండకపోవచ్చునని ఐ-ఎ-సి- ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఫిబ్రవరి 7వ తేదీన ఈ విమానము గల్లంతైంది. దానిలో మొత్తము 87 మంది ఉన్నారు.

అనంతనాగ్ జిల్లా కుల్గాం తహసీలులో శ్రీనగర్‌కు 55మైళ్లు దూరాన గల గోకల్ మార్గు అనచోట ఈవిమానము కూలిపోయి ఉంటుందని శ్రీనగర్ నుండి చేరిన ఒకవర్తమానము ద్వారా సూచింపబడుతున్నది.

ఎన్నికల సర్దుబాట్లకు ప్రతిపక్షపార్టీల సమాలోచనలు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 18

వచ్చే ఎన్నికలలో తగిన సర్దుబాట్లు చేసుకొనే విషయాన్ని చర్చించటకు ప్రతిపక్షపార్టీల ప్రతినిధులు నిన్న ఇచ్చట సమావేశమైనారు. ఈసమావేశానికి పార్లమెంటు సభ్యులు శ్రీ బి. వి. మౌర్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశములో కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు, హిందూ మహాసభ, రిపబ్లికన్, ఫార్వర్డ్‌బ్లాకు, భారతీయ సమాజ్‌వాది పార్టీ-ఇత్యాది పదమూడు పార్టీల ప్రతినిధులు దీనికి హాజరయినారు.

.....

భుట్టోకు స్వస్తి?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

పాకిస్తాన్ మంత్రివర్గంలో మార్పులు తప్పవని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిరాకరించినా, రాజకీయ పరిశీలకులు మాత్రం ప్రభుత్వ ప్రకటనకోసం నిరీక్షిస్తూనే ఉన్నారు.

పాకిస్తాన్‌లో విశేష ప్రచారంగల "డాన్" దినపత్రిక మొదటి పేజీలో భుట్టోకు విదేశాంగ శాఖనుంచి స్వస్తి చెప్పటం జరుగుతుందంటూ మంత్రివర్గములో మార్పులు జరగబోతున్నట్లు ప్రత్యేకంగా ప్రచురించింది. ఈ మార్పులు అతిశీఘ్రంగానే సంభవిస్తాయని గూడా ఆపత్రిక వ్రాసింది.రాజకీయ వార్తల విషయంలో వార్తా పత్రికలపై ఎన్నో ఆంక్షల్ని విధించిన పాకిస్తాన్ ప్రభుత్వం, డాన్ పత్రికపై ఇంతవరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు. కాగా ఆపత్రికలో ప్రచురితమైన వార్త నిరాధారమైనదికాదని ధృవపడుతున్నది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు,విదేశాంగమంత్రి భుట్టోకు మధ్య ఇటీవల కలతలు తలెత్తాయని పాకిస్తాన్ లో వదంతులు బహుళప్రచారములో ఉన్నవి. (యు. పి. యస్.)

శ్రీ యస్. యశస్సునూ అర్జించవలసిందని ఆయన యువపట్టభద్రులను ఉద్బోధించారు.



ఇండియాకు 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సప్లయిచేయడానికి, ఇండియా తక్షణ అవసరాలలోనము ఎరువులు కొనుక్కొనడానికి అయిదుకోట్ల డాలర్లు అప్పు ఇవ్వడానికి ఇటీవల జరిగిన ఒడంబడికమీద ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమక్షంలో అమెరికా రాయబారి చెస్టరుబౌల్సు, ఇండియా ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్. భూతలింగం సంతకాలు పెడుతున్నారు.

అవినీతి నిర్మూలనకృషి

కేంద్ర నేర పరిశోధనశాఖ త్రైమాసిక నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

కేంద్ర నేరపరిశోధనశాఖ శాఖాలుకు ప్రత్యేక పోలీసు సంస్థ 1965 డిసెంబరు 31లో పూర్తయిన మూడు మాసాలలోను, 40 కేసులలో నేరము ఋజువుచేసి నేరస్తులకు శిక్షపడేట్టుచేసింది. 85 మంది నాన్-గెజిటెడ్ ప్రభుత్వోద్యోగులకు, 21 మంది ప్రైవేటు వ్యక్తులకు కోర్టులు శిక్షవిధించాయి. 46 మంది వ్యక్తులకు జైలుశిక్ష విధించబడింది. వీరిలో 32 మంది ప్రభుత్వోద్యోగులున్నారు.కోర్టు విధించిన జైలుశిక్షలో 5 ఏళ్లు కఠినశిక్ష అన్నిటిలోకి ఎక్కువ- జైలుశిక్ష లేగాకుండా నేరస్తులకు మొత్తము రూ. 28,510 జుల్మానాకూడా విధించబడింది.

215 కేసులలో డిపార్టు మెంటు ద్వారా చర్యలుతీసుకోడానికి ప్రత్యేక పోలీసు సంస్థ ఈకేసులను సూచించింది. మొత్తము 288 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్ష విధించబడింది. వీరిలో 28 మంది గెజిటెడ్ ఆఫీసర్లున్నారు. ఈ 28 మంది గెజిటెడ్ ఆఫీసర్లలో ఇద్దరిని సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడము, ఒకరిని సర్వీస్‌నుంచి తొలగించడము, ఒకరిని నిర్బంధముగా రిటైర్ చేయించడము, ఒకరికి ప్రమోషన్ ఆపేయడము, ఒకరికి ఇంక్రిమెంట్ ఆపడము, ఒకరికి హోదా తగ్గించడము, 16 మందిని ఇతర విధముగా శిక్షించడము జరిగింది. నాన్-గెజిటెడ్ ఆఫీసర్లలో ఏడుగురిని సర్వీస్‌నుంచి డిస్మిస్ చేశారు. 16 మందిని సర్వీసునుంచి తొలగించారు. ముగ్గురిని పనినుంచి తొలగించారు, ఒకరిని సర్వీసునుంచి నిర్బంధముగా రిటైర్ చేయించారు. 9మందికి హోదా తగ్గించారు. 10 మంది జీతం తగ్గించారు. 104 మందికి ఇంక్రిమెంట్లు ఆపారు, 58 మందిని ఇతర విధముగా శిక్షించారు.

....—

యుద్ధకాలంలో జర్మనులకు తోడ్పడిన రష్యన్‌లకు మరణశిక్ష

మాస్కో, ఫిబ్రవరి 18

రెండవప్రపంచ సంగ్రామ సందర్భములో ఈజర్మనులు రష్యాను ఆక్రమించినపుడు, వారు వేలసంఖ్యలో రష్యావారిని హత్యగావించుటలో తోడ్పడిన నేరానికి నలుగురు రష్యనులకు మిలిటరీ న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ఐదవ ముద్దాయికి 15 సంవత్సరాల జైలుశిక్ష విధించింది.

ఈఐదుగురు ముద్దాయిలు 1942లో జర్మన్ ఆక్రమిత ప్రాంతంలోని పదివేలమంది రష్యనులను హత్యగావించుటకు తోడ్పడినట్లు కోర్టులో రుజువైనదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

+ -

లోకసభానాయకులుగా శ్రీసత్యనారాయణసిన్హా

జైపూర్, ఫిబ్రవరి 18

లోకసభలో నూతన సభానాయకుడుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా వ్యవహరిస్తారని తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిర, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌లు కాంగ్రెసు మహాసభల సందర్భముగా ఇక్కడ సీనియర్ కాంగ్రెసు ముఖ్యులతోకూడా సంప్రదించి ఈ నిర్ణయానికి వచ్చారట.

సభా నాయకత్వము స్వీకరించేట్లయితే శ్రీ సిన్హా పార్లమెంటు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎదవినుండి తొలగుతాడు. వర్కింగ్ కమిటీలో ఎవరు నియమింపబడేది తర్వాత నిర్ణయమవుతుంది.

జైపూర్ లో తుఫాను

మధ్యలో చర్చ నిలిపివేసి కాంగ్రెసు సభలు ముగించ వలసి వచ్చిన స్థితి

జైపూర్, ఫిబ్రవరి 18

70వ కాంగ్రెసు మహాసభలు గత రాత్రి ముగిసి తోడనే జైపూర్‌లో వర్షాలు ప్రారంభమై అనంతర కార్యక్రమాలన్నీ అస్వ్యస్తమయ్యాయి.

నిన్న కాంగ్రెసు మహాసభ జరుగుతున్నంతసేపు చలిగాలి రివ్వున వీస్తూనే ఉంది. సాయంత్రానికి ఆ గాలి మరింత ఎక్కువైంది. వెమ్మట కురిసిన వర్షముతో మహాసభ వందిరి, శిబిరాలు, నెహ్రూనగర్ ప్రాంతములో కట్టిన తాత్కాలిక గృహాలు అన్నీ నీటిముంపు పాలయ్యాయి.

కాంగ్రెసుమహాసభ వార్తల్ని సత్వరం తమతమ పత్రికలకు ప్రసారము చేయించడముకోసం సిద్ధంగా తయారయిన విలేఖరులంతా కూడా పనిలేకుండా చేసి పైపురైటర్సుమాని తలదాచుకోడానికి పరుగులెత్తాల్సి వచ్చింది. రేకు పాకలన్నీ ధారా పాతముగా కురిసి లోపలివస్తువులన్నీ తడిసి పోయాయి. వార్తా ప్రసారాలకు ఏర్పాటు చేయబడిన టెలీకమ్యూనికేషన్స్ యంత్రాలన్నింటినీ హడావుడిగా సీకి జాగ్రత్త చేయవలసి వచ్చింది.

స్వామి మాన్‌సింగు స్టేడియం వద్ద ఏర్పాటయిన ఖద్దరు గ్రామ పరిశ్రమల ప్రదర్శనం స్టాలన్నీ వర్షానికి పూర్తిగా చెడిపోయాయి

కాంగ్రెసు మహాసభలు ముగిసిన వెంటనే ఢిల్లీకి శ్రీ మురార్జీ దేశాయి, మరికొందరు కాంగ్రెసు నాయకులతో బయలుదేరిన ఐ.ఎ.సి విమానం నుధ్యదారిలో తిరుగుముఖంపట్టి మళ్ళీ జైపూర్ చేరింది.

సాయంత్రము జైపూర్ వాతావరణమాతు ఫానును గుర్తుకు తెచ్చింది. ప్రతికల వారికిచ్చిన శిబిరాల పైగల రేకులు కొన్ని ఎగిరిపోయాయి కూడా.

వాతావరణ పరిస్థితి గమనించి గత రాత్రి మహాసభలో ఆర్థికవ్యవహారాల తీర్మానంపై చర్చను నిరోధించి వేసి త్వరత్వరగా కార్యక్రమాన్ని ముగించి వేశారు వందిట్లో నీరు కారడమువల్ల ప్రతినిదులు ఇబ్బంది పడడము చూచి కాంగ్రెసుఅధ్యక్షులు సభా కార్యక్రమాల్ని నిలుపు చేశారు.

కనీస పౌర సౌకర్యాలు కూడా లేవని విమర్శ

నగర పాలక బడ్జెటు సమావేశంలో చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18

నగర మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెటు సమావేశం నిన్నకూడా జరిగింది డిప్యూటీమేయర్ రహమత్‌అలీ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

తమ తమ నియోజకవర్గ ప్రాంతాలలో కనీస పౌరవసతులు కూడాలేవని పలువురు సభ్యులు ఫిర్యాదుచేశారు.

నగర పురాతన ప్రాంతానికి అభివృద్ధికి బదులుతక్కువ రూపాయలు కేటాయించటం వట్ల సంతృప్తిని వెల్లడించిన సభ్యులకు ఒక తతంగాలనుకు మూడు లక్షలరూపాయలు కేటాయించటము కొంత అసంతృప్తి కారణమైంది.

కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. మల్లారెడ్డి ప్రసంగిస్తూ నగరంలో పలు కొత్త కాలనీలు అవతరిస్తున్నాయనీ వాటికి తగిన సౌకర్యాలు కల్పించుటకు నిబ్బందిని పెంచాలని సూచించారు.

ఆస్తిపన్నును విపరీతముగా పెంచటాన్ని మజ్లిస్‌సభ్యులు ఖాజా నాజీముద్దీన్ తీవ్రముగా విమర్శించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ వై. వెంకయ్య ప్రసంగిస్తూ నీటికనెక్షనులు ఇవ్వటంలో జాప్యం జరుగుచేనాక దానికి సంబంధించిన అధికారులు లంచాలు అడుగుతున్నారని ఫిర్యాదుచేశారు.

మరొక కాంగ్రెసు సభ్యులు శ్రీ కాలయ్య ప్రసంగిస్తూ వేల మంది ప్రజలు హౌసింగ్ సొసైటీకిఇబ్బందిపడుతుంటే నౌంక్‌పహాడ్ అభివృద్ధి కార్పొరేషన్ ప్రాంతులాడటాన్ని విమర్శించారు. వీరు కార్పొరేషన్ కారాలు లోపలి ఒక్కొక్కఆఫీసు పేరెత్తి వారి చర్యలను విమర్శించటం ప్రారంభించగానే కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్ కలుగజేసుకొని విమర్శలకు సమాధానము చెప్పే అవకాశం అధికారులకు లేదు కనుక సభ్యులు తనువిమర్శలనుఆపేస్తుంటాడని డిప్యూటీ మేయర్‌కు విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన గోల్కొండ ప్రాంతంలో పౌర వసతులు తూతూముగా వున్నాయనీ కాంగ్రెసు సభ్యులు శ్రీ రంగయ్య వివరించారు.

సికాఫల్‌గూడీలో వీధి దీపాలు ఏర్పాటుచేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితము లేకుండా పుక్కుదని కాంగ్రెసు సభ్యులు శ్రీ దశరథ్ విమర్శించారు.

మజ్లిస్ సభ్యులు ప్రసంగిస్తూ వన్నులు వసూలుచేసే యంత్రాంగాన్ని దిట్టపరచి [illegible] యాలు త్వరగా వసూలు అయ్యేట్లు చూడాలన్నారు.

కార్పొరేషన్ పని చేస్తున్న విధానాన్ని ప్రతిపక్షాలు విమర్శించుటకు కారణం లేదనీ లంగ్రెసు సభ్యులు శ్రీ యెల్లయ్య అన్నారు వర్క్స్ కాంట్రాక్టు అయిన తర్వాత అవి చేపట్టడంలో విపరీతమైన ఆలస్యము జరుగుతున్నదనీ పని మొదలుపెట్టినా అవి త్వరగా పూర్తికావడము లేదని అన్నారు.

సమావేశం సోమవారం ఉదయము పదకొండు గంటలకు తిరిగి జరుగుతుంది

మేన్స్‌ఫీల్డు టైర్ కంపెనీ పెట్టుబడులు

అమెరికా ప్రభుత్వ హామీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 18

ఒహైయో మేన్స్‌ఫీల్డు టైర్ అండ్ రబ్బరు కంపెనీ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.) తాలూకు పెట్టుబడుల గ్యారంటీ కార్యక్రమంక్రింద అదనపు ఈక్విటీ పెట్టుబడి హామీ పొందింది

మొత్తం 10,47,000 డాలర్ల ఈ గ్యారంటీలను యు. ఎస్. ఏ. ఐ. డి. ఈకంపెనీకి ఇచ్చింది.

మేన్స్‌ఫీలు కంపెనీ పెట్టుబడుల ద్వారా మధ్యధరా ప్రాంతపు ఫ్యాక్టరీ ఉత్పత్తి పెంచుతారు. 1961లో ఈ ఫ్యాక్టరీని స్థాపించిన నాటినుంచి ఈ అమెరికన్ కంపెనీ దీనితో సంబంధం కల్గిఉన్నది. ఇట్లా ఈ ఫ్యాక్టరీని విస్తృత పరచటంవల్ల దీనికి కావలసిన విదేశీ దిగుమతి వస్తువుల అవసరం తగ్గిపోతుంది. ఆవిధంగా విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేసుకోవచ్చు.

నగరంలో నేడు

శ్రీదుర్గా నాట్యకళామండలి 19వ వార్షికోత్సవము యీ సాయంత్రము 6.30లకు రవీంద్ర భారతిలో రాష్ట్రపట్లకు పర్యాటకశాఖ మంత్రి శ్రీ టి వి. రాఘవులు అధ్యక్షతన జరుగుతుంది. మహిళాకళాశాల ప్రిన్సిపాల్ డా॥ శ్రీ దేవి సభాధ్యక్షోపన్యాసమిస్తారు. సినీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సావెనీర్ ఆవిష్కరిస్తారు. హైదరాబాదు ఆకాశవాణి కేంద్రము డైరెక్టరు డా॥ అయ్యగారి వీరభద్రరావు ప్రసంగిస్తారు. ప్రఖ్యాత రంగస్థలనాటకాలనుండి దృశ్యాలు ప్రదర్శింపబడుతాయి.

.....

ఇండియాకు ఇటలీ సహాయం

రోమ్, ఫిబ్రవరి 18

భారత ఆహార క్లిష్టత నివారణకు తోడ్పడాలని ఇటలీ అధ్యక్షులు గిసెప్పె సరాగత్ తమ దేశీయులకు విజ్ఞప్తి చేశాడు.

ఇప్పటివరకు ఇటలీలో ఇండియా సహాయార్థం 7వేలపౌండు స్టెర్లింగులు విరాళముగా సేకరింపబడినవి ఇటలీ ప్రభుత్వం 666వేల పౌండ్ స్టెర్లింగుల దీర్ఘకాలిక ఋణాన్ని భారతదేశానికి ఇచ్చుటకు పిండి ధాన్యము, కోడిగుడ్లు, వ్యవసాయ యంత్రపుపనిముట్లను సరఫరా చేస్తున్నది.

ఇటలీ సంస్థతో ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఒప్పందము

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచటముకోసం కావలసిన ఎరువులతయారు చేయటములో ముఖ్యమైన యూరియాను తయారు చేసేందుకుగాను, ఫెర్టిలైజర్ కార్పొరేషను వారు ఇటలీలోని మాంటిసాటినీ సంస్థతో ఒక ఒప్పందం చేసుకున్నారు.

ఈ ఒప్పందాన్ననుసరించి, మాంటిసాటినీ సంస్థ, తాము యూరియా ఉత్పత్తికోసం అవలంబిస్తున్న ప్రయోగసిద్ధాంతాన్ని, సాంకేతిక విధానాల్ని అనుసరించటానికి ఫెర్టిలైజర్ కార్పొరేషను వారికి అనుమతి ఇస్తున్నది.

అంతేగాక ఆ సిద్ధాంతంపైన, సాంకేతిక విధానాలపైనా రెండు ప్రక్కలా జరిగే పరిశోధనల్ని, పరిశోధనల ఫలితాల్ని ఎటువంటి సంకోచం లేకుండా ఒకరికొకరు వెల్లడించటానికి అభిప్రాయాల మార్పిడికి ఆ ఒడంబడిక దోహదమిస్తుంది.

సింధ్రీలోనున్న ఫ్యాక్టరీలోని యూరియా, అమోనియమ్, సల్ఫేట్, నైట్రేట్ తయారు విభాగాలను ఫెర్టిలైజర్ కార్పొరేషను వారి కోసము ఈ మాంటిసాటినీ సంస్థే నిర్మించింది.

(యు-పి-యస్)

అంధ్రప్రదేశ్ లోకల్ లైబ్రరీ అధారిటీ కార్యకర్త సమావేశం

(మా విలేఖరి)

కరీంనగర్, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభల సందర్భమున ఫిబ్రవరి 6వ తేదీన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ లోకల్ లైబ్రరీ అధారిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరిగినది ఈసమావేశమును కరీంనగరజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ చైర్మన్ శ్రీ బి. వెంకటరామారావు ఏర్పాటు చేసినారు పౌరగ్రంథాలయశాఖకు ప్రత్యేక డైరెక్టర్ నేర్పాటుచేయాలనియు, ఎల్-ఎల్‌ఎ ఉద్యోగులందరి సర్వీస్ మాల్ చేయబడాలనియు, ఎల్-ఎల్‌ఎ నిబ్బంది వేతనములు చక్కగా నిర్ణయించి జీతాలియ వీరందరు ప్రభుత్వోద్యోగులుగ పరిగణింపబడాలనియు జిల్లా కేంద్రగ్రంథాలయములకు ప్రభుత్వం భవనములు నిర్మించేవర్పాటు చేయాలనియు, ఎల్-ఎల్‌ఎ చైర్మన్‌గా ఎన్నికైన నాటినుండి 5వంవత్సరముల పదవీకాలము ఉండునట్లు పొడిగించాలనియు తీర్మానములు చేయబడ్డాయి ఇంకను ఎల్. ఎల్. ఎ. ఏదుర్కొన్న అనేక క్లిష్టత మన్నలను గూర్చియు, సెన్సస్ కలెక్షన్ ఎల్.ఎల్. ఎ. ఆర్థికస్థితులు, గ్రంథాలలో చట్టములోని లోపములనుగురించి చర్చించారు మరుసటి దినముకూడా వీరు ప్రత్యేక సమావేశము జరుపుకొని తీర్మానములను నిర్ణయించారు.

ఆంధ్రదేశ గ్రంథాలలో మహాసభ వారేర్పాటుచేసిన ఎల్.ఎల్.ఎ. ప్రతినిధుల సమావేశంలో ఈతీర్మానములు ప్రవేశ పెట్టి ఆమోదించబడినవి.

ఎల్.ఎల్.ఎ. ప్రతినిధులసమావేశంనకు కర్నూలు జిల్లాచైర్మన్ శ్రీ బి. సుబ్బారెడ్డి సమావేశ కర్తగాను, శ్రీ ఎస్. చెన్నారెడ్డి (విశాఖపట్నం ఎల్. ఎల్. ఎ చైర్మన్) సమావేశఅధ్యక్షులుగను వ్యవహరించారు. వరంగల్ చైర్మన్ శ్రీ అడవాల సత్యనారాయణ, కరీంనగరం చైర్మన్ శ్రీ బి. వెంకటరామారావు, నల్లగొండచైర్మన్ శ్రీ రామకృష్ణారెడ్డి, సంగారెడ్డిచైర్మను శ్రీ వి. నరసింహారావు, శ్రీ కృష్ణా జిల్లా చైర్మను శ్రీ కె. సూర్యప్రకాశరావు, గుంటూరు చైర్మను శ్రీ ఉమామహేశ్వరరావు, ఆదిలాబాద్ చైర్మను శ్రీ బాల్ కిషనురావు పలువురు సెక్రటరీలు తీర్మానములను ప్రవేశ పెట్టి మాట్లా

మరుపురాని మనీషి శ్రీ గోపీచంద్

(5)

ఈ విమర్శకుల్లో నన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేసే మరొక గుణం కనిపిస్తుంది. అది వీరికి జీవితం ఎక్కువలుస్తంగా కనపడటం. వీరిని మీరేమన్నా అడగండి; రెండు రెక్కల నాలుగూ, రెండు మూళ్ల అరుగా జవాబు చెప్తతాను అన్నారు గోపీచంద్‌గారు.

భగవంతుడు మనకిచ్చిన వరాలలో "కాలం" అమూల్యమయింది. కాలప్రభావాన్ని, విలువను గుర్తించని మనిషి జీవితంలో ఏమీ సాధించలేడు. కాలాన్ని దురినియోగం చేయడం భగవదపచారమే ఔతుంది అని అంటూ వుండేవారు.

గోపీచంద్‌గారు ఆధ్యాత్మికవాదిగా మారడానికి కావలసిన బీజాలు వారిలో మొదటి నుండి ఉన్నాయి. అయితే ఆబీజాలు తగిన అదనులోగానిమోసులె తలేదు. అరవిందుని దర్శనం, తత్త్వగ్రంథ పఠనం, జీవితం నేర్పినపాఠాలు వారిని మహోన్నత శిఖరాలకు తీసుకెళ్ళాయి. గోపీచంద్‌గారు అలా మారిపోతారని నేను అనుకొంటూనే ఉన్నాను. ఈ అన్వేషణ వారిలో ప్రారంభమైనప్పుడే దీని పర్యవసానాన్ని నేను ఊహించగలిగాను.

గోపీచంద్‌గారితో జరిగిన ఇష్టాగోష్ఠిలో శ్రీడి, రాజారావు ఇలా పృచ్ఛించారు.

ప్రశ్న: లోకంలో తెలుసుకోవలసింది ఏమిటి?

జవాబు: సత్యం.మనం చదివినా, వ్రాసినా, తపస్సుచేసినా, చివరికి రీసెర్చిచేసినా సత్యంకోసమే.

ప్రశ్న: సత్యం యొక్క గుణం?

జవాబు: నిర్గుణం.

ప్రశ్న:సత్యంవల్లకలిగేఫలితాలు?

జవాబు: ప్రేమ; ఐక్యత.

ప్రశ్న:ఏదినత్యం?ఎక్కడనత్యం?

జవాబు: మనిషిలోనూ ఉంది. బయటా ఉంది. శూన్యములోనూ వ్యాపించి ఉంది. అది మనకోసమే ఉంది. దాన్ని మనం తెలుసుకోవాలి. తెలుసుకోవాలని ప్రయత్నిస్తూనే వస్తున్నాం. ఆ ప్రయత్నఫలితం ఫీలాసఫీగా రూపొందుతుంది.

ప్రశ్న:"సత్యాన్వేషణ" పూర్తి అయినట్లేనా?

జవాబు: లేదు, సత్యం అనంతం. ఒక్కనాడు ఒక వ్యక్తి ద్వారా పూర్తిఅయ్యేది కాదు. సంపూర్ణ సత్యం ఇంకా బయటపడలేదు. ఇప్పుడు చూస్తున్నవి అర్ధసత్యాలే.

ఎడ్వర్డు స్ప్రాంగర్:మానవుల్లోని రకాలు" అనే గ్రంథంలో మానవులను ఆరు తరగతులుగా విభజించారు. "జ్ఞానతృష్ణా, సత్యాన్వేషణాసక్తి కలిగినవారు కొందరనీ, భౌతికసుఖాలను ఆపేక్షించిన ఆర్థికవాదులు కొందరనీ, మానవుణ్ణిబాగుచేయాలనే కోర్కెతోవుండే సంఘసంస్కర్తలుకొందరనీ, అధికారవాంఛతో ప్రేరేపించబడిన రాజకీయవేత్తలు కొందరనీ, జీవితంలో ఐకమత్యాన్ని, ఏకత్వాన్ని సాధించి, తద్వారా భగవంతుణ్ణి పొందాలనే మతకర్తలు మిగిలిన వారని"అన్నాడు. ఈ విభజనరీత్యా చూస్తే గోపీచంద్‌గారు మొదటి కోవకు చెందిన మహామనీషి.

తాత్త్వికతేజంతో తొణికిసలాడుతూవుండేముఖవర్చస్సు, పెదవుల మీద ఎల్లప్పుడూ చిందులు త్రొక్కుతూవుండే చిరునవ్వు, ఉక్కుతునకలాంటిశరీరం, బంగారుఛాయ, విశాలమైనఛాతీ, సింహగంభీరమైన విగ్రహం, చెదురుగా రేగిన నల్లని ఉంగరాలజుట్టు, దట్టమైన కనుబొమలు, నల్లని ఫ్రేముగల దళసరి కళ్ళజోడు, అందులో నుంచి నీలిమ ఆకాశంలోకి దూసుకపోయేఏకాగ్రదృష్టి, చేతిలో రెండు పుస్తకాలు, కాళ్ళకు దేశవాళీ చెప్పులు, సాదా లాల్చీ, బిళ్ళగోచితో తెల్లని పంచె కట్టు-వీటన్నిటి సమాహారమే శ్రీ గోపీచంద్‌గారు.

గత నవంబరు 14 న ఇండియా కౌన్సిలువారు నెహ్రూ 76వ జన్మదినోత్సవ సందర్భంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐక్యరాజ్య సమితిలో ఇండియా రాయబారి శ్రీ జి. పార్థసారథి సతీమణి నెహ్రూ ఉపన్యాసాల నుంచి, రచనల నుంచి కొన్ని భాగాలు చదివారు.

శ్రీ త్రిపురనేని సుబ్బారావు

"పండితపుత్రః పరమశుంఠః" అన్నారు పెద్దలు. పెద్దల సుద్దులు తప్పుచేసిన ఘనత గోపీచంద్‌గారిది. ఆయన తండ్రికి తగ్గకొడుకు. ఏ మాత్రం జంకూ గొంకూలేకుండా కుండబద్దలుకొట్టినట్లు మాట్లాడగల ధీశాలి. సంభాషణలో ఆయన విగ్గరగానవ్వుతూ ప్రతిపక్షులను కూడా పొట్టచెక్కలయ్యేట్టు నవ్వించగల ప్రతిభాశాలి. నవ్వుతూనే చురకలు అంటించగలప్రజ్ఞాశాలి. రచనలలో కూడా చెణుకుల మెరుపుల్లా మెరిపించిన చమత్కారులు. ఆయనకు మనుషులు అద్దంలో బింబాల్లా కనిపించేవారు. మితభాషి; మంచి వక్త; సాధారణంగా ఉపన్యాసాలివ్వడానికి అంగీకరించేవారుకాదు. ఆయనతో పరిచయమైన వ్యక్తి ఆయనను జీవితాంతమువరకూ విస్మరించలేడు. ఒకసారి పరిచయమైన వ్యక్తి ఎక్కడ కన్పించినా అతని యోగక్షేమాలడగడం ఆయన అలవాటు. యువకులను ఆయన ఆకర్షించినంతగా ఇటీవల మరే సాహితీవేత్తా ఆకర్షించలేదు. రచయితగా ఆయనకు ఎంతకీర్తి వుందో వ్యక్తిగా అంతపేరూ ఉంది. సాహిత్యం, తత్త్వశాస్త్రాలకు సంబంధించిన ఏ సమావేశంగాని, సభగాని గోపీచంద్‌గారు లేకుండా జరిగేదికాదు. పండిత నెహ్రూవలె వయస్సుపెరుగుతున్న కొద్దీ, యువకుల ప్రతినిధిగా వుండే లక్షణాలు గోపీచంద్‌గారిలో చివరివరకూఉన్నాయి. ఆయనవ్యక్తిత్వంలోఇదో ప్రత్యేకత.

ఆయన సన్మానాలకూ, పేరు ప్రతిష్ఠలకూ పాకులాడలేదు.ఎన్నో సారస్వత సంఘాలవారు సన్మానిస్తామని ముందుకు వచ్చారు. అందులకు గోపీచంద్‌గారు అంగీకరించలేదు. అయినప్పటికీఆయన కుసన్మానాలు జరగకతప్పలేదు. అన్నామలై విశ్వవిద్యాలయాంధ్రులుగోపీచంద్‌గారిని బ్రహ్మాండంగా సన్మానించారు. ఆ సందర్భంలో వారు సమర్పించిన స్వాగతపత్రంలోని కొన్ని భాగాలను చూడండి:

గోపీచందుగారూ!

నమస్తే. కవిరాజ కుమారులగు మిమ్ము, సుందరోద్యాన వనాలతో ప్రకృతి రమణీయకమై, పల్లెపట్టుల ప్రశాంతత, నవీన నగరాల నాగరికతల మేళ్కలయిక గల్గి, తెలుగు, తమిళ, మళయాళ, ఉర్దూ, హిందీ, సంస్కృత ప్రాచ్యభాషాపీఠమై, సంగీతము మొదలగు లలితకళలకు, ఇంజనీరింగు, టెక్నాలజీ, మొదలగు సాంకేతిక, పారిశ్రామిక శాస్త్రాలకు విద్యాకేంద్రమై,విద్యత్ శిఖామణియగు రంగనాథన్, విశ్వవిఖ్యాతిగన్నశాస్త్రి, రాజకీయ దురంధరుడగు రెడ్డినాయుడు, రాజ్యాంగశాస్త్ర కోవిదుడగురత్నస్వామి మొదలగు వారి చేతులలో అభివృద్ధి చెందిన ఈ ఇండియన్ ఆక్స్‌ఫర్డు అన్నామలై విశ్వవిద్యాలయానికి ఆహ్వానించుట నెంతయు ఆనందిస్తున్నాం. అడిగినంతనే ఆహ్వానాన్నంగీకరించి నందులకు కృతజ్ఞులం.

అభ్యుదయ పథానువర్తీ!

మీకు తెలుగు సారస్వతం వెన్నతోబెట్టిన విద్య. వంశపారంపర్యంగా వచ్చిన మీ త్రిపురనేని వారి సాహిత్యం తెలుగుభాషా యోషకు ఎన్నో వన్నె చిన్నెలు తీర్చిదిద్దింది. బారిష్టరుపరీక్షకు ఇంగ్లాండువెళ్లుతూ కూడా తెలుగు సారస్వత గ్రంథాలను మర్చిపోని శతావధానులు. యెందరో కవికుమారులకుఅండయై అందును కవిబ్రహ్మను పోలినవారిని తయారుచేసిన మీ తండ్రిగారు రామస్వామిగారి పట్టుపల నెవరూమరువలేరు. "వీరగంధము తెచ్చినారము-వీరుడెవ్వరో తెలుపుడీ" అన్న వారి గేయం ఆంధ్రులనెవ డూ కదుపుతూనే ఉంటుంది.

కళాకోవిదా?

మీచలనచిత్ర కథారచన,సంభాషణాక్రమం ఒక ప్రత్యేకతను గడించుకున్నాయి. మీ దర్శకత్వం క్రింద తయారైన "లక్ష్మమ్మ" ఆంధ్రుల ఆదరాభిమానాలను చూరగొంది. విస్పష్ట పరిశీలన, విశాల దృక్పథం, విజ్ఞాన వికాసాలుగల ఉత్తమ సాంఘికచిత్రాలెన్నో యికముందు మీచేతిమీదుగా ఆంధ్రదేశానికిలభిస్తాయని నమ్ముతున్నాం."

గోపీచందుగారు పూర్ణపరిణతి చెందిన రచయిత. కథ, కథానిక, నవల, నాటిక, వ్యాసం, లేఖ, స్కెచ్ మొదలైన సాహిత్యశాఖల్లో ఆయన అందెవేసిన చేయి. చిన్న చిన్న వాక్యాలలో, తేటతెలుగు మాటలతో, పాఠకులకు సులభగ్రాహ్యమైన శైలిలో వ్రాయడం గోపీచందుగారి విశిష్టత ఆయన కావ్యాలలో అంతర్లీనముగా చురుక్కుమనిపించేవ్యంగ్యోక్తిఉంది. వారి ప్రతి రచనా హృదయానికి సూటిగా తగులుతుంది.మనస్సులో ఆలోచనలను రేకెత్తిస్తుంది, ఆయన పుస్తకాలన్నీ జీవితంలో అనుభవాల మూలకముగా వెలువడిన విదిలింపుల జల్లులు. ఆయన రచనలు మానవునిపట్ల ఆదరణ, ఆసక్తి, సత్యచింతనలను వ్యక్తం చేస్తూ, మూఢనమ్మకాలనూ, దుష్టసంప్రదాయాలనూ ఖండిస్తూ ఉంటాయి. ఆయన రచనల్లో సూక్తులు కోకొల్లలు. కొన్నింటిని చూడండి:

1. జీవితం ఎక్కాలపుస్తకంకాదు.

2. నిస్పృహ పాతదారిని వదలి కొత్త దారిని ఏర్పచుకోమని చెప్పే అప్పుడు.

3. అపవాదుకున్న ఆకర్షణ ఈ ప్రపంచంలో ఆడదానికి లేదు.

4. జీవితం ఒక యాక్సిడెంట్. మంచికీ చెడుకీ కూడా యాక్సిడెంటే ఆధారం.

5. చావు బ్రతుకులు రెండూ సమానదృష్టితో చూడగలిగినవాడే ఏ పనైనా చెయ్యగలుగుతాడు.

6. లోకంలో కొందరు బంధాలలో బ్రతకటానికి పుడతారు. మరికొందరు బంధాలను అధిగమించి విహరించటానికి పుడతారు.

(4 వ పేజీ చూడుడు)

లేఖావళి

వివేకానందశిలాస్మారక సమితి

ఆర్యా!

దేశభక్తుడైన మహర్షి స్వామి వివేకానందుని శతతమ జయంత్యుత్సవాలు 1963 జనవరిలో దేశమంతటా వైభవోపేతముగా జరిగాయి. ఆ సందర్భంలో స్వామివివేకానంద శతతమ జయంత్యుత్సవ వివేకానంద శిలాస్మారకసమితి ఏర్పడ్డది.

కన్యాకుమారి వద్ద స్వామి వివేకానంద శిలపై బ్రహ్మాండమైన కట్టడమొకటి నిర్మించాలనే సంకల్పంతో ఈ సమితి ఒక పథకాన్ని రూపొందించింది. ఒక సాధారణ సన్యాసిని మహాసంస్కర్తగా మార్చిన ప్రదేశమిది. ఈ సమితి నిర్ణయానికి సమాజమంతా సమున్నత స్వాగతాన్ని అందించింది కూడాను.

ఈ సమితి మద్రాసు ప్రభుత్వముతో చర్చించి అనుమతి పొంది స్మారక నిర్మాణపు నమూనాను సమాయత్తపరచింది. ఈ స్మారక నిర్మాణములో 1 ఒక మంటపాన్ని వివేకానంద శిలపై నిర్మించడమూ, అందులో స్వామి వివేకానందుల నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించడమూ 2 యాత్రికుల సౌకర్యార్థం శిలమొదటా సముద్రతీరానా వేదికలు నిర్మించడమూ ముఖ్యాంశములు.

అప్పుడే నిర్మాణ ప్రారంభమై ఉధృతముగా జరుగుతూవుంది. ఈ కార్యక్రమం సంపూర్ణంగా నిర్వహించడానికై మూడుసంవత్సరాలకాలమూరూ 81,60,000లు అంచనా వేశారు. కాబట్టి దేశంలోని ప్రతిపౌరుడూ ఈ మహత్తర కార్యనిర్వహణలో పాల్గొనడం తన విధ్యుక్తధర్మముగా భావింపవలసివుంది.

ఈ ధనసేకరణకయి దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ ప్రాంతీయ కమిటీలు ఏర్పాటైనవి. ఈ నిధి సేకరణనిమిత్తం అఖిలభారత కమిటీకి అనుబంధముగా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఎ.ఆర్. అప్పారావు అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమితి ఏర్పడ్డది.

ఈ సందర్భంలో ఆంధ్రప్రజానీకం అతా ఉదారంగా విరాళాలిచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా సమితి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ విరాళాలు సమితిచేత గుర్తింపబడ్డ వ్యక్తులకుగాని కొంతాధికారి శ్రీ వి. వి. సుబ్బారాయుడుగారికిగాని అందజేయవచ్చు. ఇట్లు

వివేకానంద శిలాస్మారకసమితి

3.5-1965 న్యూనాయణగూడ

హైదరాబాద్

షాద్‌నగర్ లో బియ్యపు కొరత

ఆర్యా!

షాద్‌నగర్ లో యింత పరకు కంట్రోలురేట్ ప్రకారము బియ్యం అమ్మబడుచుండెడిది. కాని కంట్రోలు షాపులలో కోటా అయిపోయినందున ప్రజలు బియ్యం లేక చాలాబాధలకులోనగుచున్నారు. కిలో 90 పైసలు రూపాయి చొప్పున బ్లాకులో బియ్యం కొనలేకుండా ఉన్నారు. కావున ఇందుకు బాధ్యులయిన ప్రభుత్వోద్యోగులు అతితొందరలో రేషన్‌ను అమలుపరుచుటలేక కంట్రోలుదుకాణములకు కోటా పంపుటకు ఏర్పాటుగాని కావించవలసినదిగా మనవి చేయుచున్నాను. ఇట్లు

ఎం.ఏ, హామీద్

షాద్‌నగర్

నల్లొండ హైదరాబాదులకు ఎక్స్‌ప్రెస్‌బస్‌ల అవళ్యకత

ఆర్యా!

దేవరకొండ గ్రామజనాభా 10వేలు ఉన్నది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయములు ఇక్కడ చాలా ఉన్నవి వ్యాపార కేంద్రమగుటచే ప్రయాణీకుల రద్దీ ఎక్కువ ఉంటుంది. జిల్లాకేంద్రమైన నల్లగొండకు ఇక్కడి నుండి ఉదయం 7 గంటలకు ఒకబస్సు ఉన్నది: తర్వాత మధ్యాహ్నం1గంటకు ఉన్నది.ఈమధ్యవేళలలోబస్సు లేనందున అవసరపనులున్నవారికి ఇబ్బందికలుగుచున్నది.

కావున ఆర్.టి.సి. అధికారులు ఈ విషయమునుసానుభూతితో పరిశీలించి దేవరకొండ నుండి నల్లగొండకు 10 గంటల ప్రాంతంలో ఒక అదనపు బస్ దేవరకొండ నుండి హైదరాబాదుకు ఒక ఎక్స్‌ప్రెస్‌బస్ ఏర్పాటుచేయాలని ప్రార్థిస్తున్నాము. ఇట్లు

సయ్యదుహుసేన్

దేవరకొండ

రేషనింగు అవకతవకలు

ఆర్యా!

రాజధాని నగరములో రేషనింగ్ ఫిబ్రవరి మొదటి తేదీ నుండి ప్రవేశపెట్టబడింది. గత డిసెంబరు 25 వ తేదీ నుండి 31 వ తేదీవరకు జంటనగరాలలో ప్రతిఇంటికి ఎన్యుమరేటర్ వచ్చి రెక్కలను పూర్తి చేసుకొని పోయారు. వీరందరికీ జనవరి 25 వ తేదీ లోగా కార్డులపంపిణీకూడ జరిగింది. కార్డులు పొందినవారు తమ తమ ప్రాంతములయందుగల రేషన్‌షాపులకు, కోఆపరేటివ్ షాపులకు వెళ్ళి తమ కార్డును నమోదు చేయించుకొని రేషన్ తెచ్చుకొనుచున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.

కాని ఎన్యుమరేటర్స్ రెక్కలలోకి రాని కుటుంబముల సంగతేమిటి? ఎన్యుమరేటర్స్ చాల కుటుంబములను తమ రెక్కలలోకి కిమకొనకుండానే విడిచిపెట్టినారు. ఈవిధముగా విడిచి పెట్టబడిన కుటుంబముల వారు జనవరి 5 వ తేదీ లోగా తమ ప్రాంతీయ అసిస్టెంటు రేషనింగు కార్యాలయమునకు వెళ్ళి డిక్లరేషన్‌ను పూర్తి చేయవలసినదిగా పత్రికా ప్రకటన వెలువడినది. ఎన్యుమరేట్ కాని కుటుంబములో తమ ప్రాంతీయ రేషనింగు ఆఫీసులు తమకు ఇండ్లకు రెండు, రెండున్నర మైళ్ళదూరములో ఉన్నను తమ పనులను కూడ లెక్కచేయకుండా వెళ్ళి జనవరి 5 వ తేదీ లోగా డిక్లరేషన్ ఫారములను నింపి వచ్చినవారున్నారు. ఫిబ్రవరి 1 వ తేదీనుండి ప్రారంభింపబడిన రేషనింగు ద్వారా లభించే చౌకీ చాలని రేషన్ కూడా పొందుటకుగాను నేటివరకు కూడ రేషనింగుకార్డులు వాడికి పంపిణీ కాలేదు. తిరిగి ప్రాంతీయ అసిస్టెంటు రేషనింగు ఆఫీసులకు వెళ్ళి వారితో మొరపెట్టుకుంటే వారం పదిరోజులకు తాత్కాలికకార్డులను ఇచ్చుచున్నారు. ఈ తాత్కాలిక కార్డులను పొందుటకుకూడా దాదాపు 4, 5 గంటలు వృధాచేయవలసి వచ్చుచున్నది. తాత్కాలిక కార్డులు ఇచ్చేకంటే శాశ్వత కార్డులను త్వరగా వీరు ఎందులకు పంపిణీ చేయడం లేదో తెలియడంలేదు. ప్రజల తిండి విషయంలో కూడా రెడ్‌టేపిజం, అధికారప్రదర్శన అవసరమని రేషనింగు శాఖవారు భావిస్తున్నారా?

ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యుల వివరములను జనవరి 5 వ తేదీన తన ప్రాంతీయ రేషనింగు ఆఫీసునకువెళ్ళి డిక్లరేషన్ ఫారంను నింపివచ్చినారు. నేటివరకుకూడ తనకు కార్డురాలేనందులకు ఆఫీసుకువెళ్ళి వాకబుచేస్తే అచ్చట అసిస్టెంటు రేషనింగు ఆఫీసర్ గారే ఆఫీసుకు సరిగా రావటంలేదట. ఆఫీసులో ప్రజలు పెద్ద పెద్ద వరుసలో నిలబడి నిరాశతో ఇండ్లకు తిరిగివెళ్ళిపోవుచున్నారు. ఆ ఆఫీసులోని గుమాస్తాల సహాయంతో తన డిక్లరేషన్ ఫారంను వెతికితే అసలు కనబడలేదు. తిరిగిమరో డిక్లరేషన్ ఫారమును నింపుమని ఆ గుమాస్తా సలహాఇచ్చారు. ఈ విధంగా ఒక నిర్ణీతమయిన సమయ సూచిక లేకుండా ప్రజలకు ఏలాంటి అందుబాటులో లేని ఈ రేషనింగు ఆఫీసులను ప్రజలకు అందుబాటులో ఉండునట్లు తక్షణ చర్యలు గయికొనగలరని ప్రార్థించుచున్నాము.

1-8-44/ఎ/3 ఇట్లు

దిల్కుషాలి సత్యనారాయణ

హైదరాబాద్. రెడ్డి

పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ పర్యటన

నల్లగొండ, వరంగల్, ఖమ్మంజిల్లాల్లో

నల్లగొండ ఫిబ్రవరి 13

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ నల్లగొండజిల్లా సూపరింటెండెంట్‌తో కలసి భువనగిరి, ఆలేరు, కొలంపాకలను ఫిబ్రవరి 9వ తేదీన చూచి అచ్చట శాంతి భద్రతల పరిస్థితిని తెలుసుకున్నారు.

ఈ సంచార సందర్భములో శాసన సభ్యులు, శ్రీ ఎ. రామచంద్రారెడ్డి, శ్రీమతి కమలాదేవి మరికొందరు స్థానిక నాయకులు వీరివెంటఉన్నారు.

తమ వివాదాలను హింసా చర్యల ద్వారా గాక, సామరస్య సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొమ్మని ఇన్‌స్పెక్టరు జనరల్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

తరువాత వీరు వరంగలుజిల్లా ధర్మసాగరం వెళ్లారు.

నల్లగొండజిల్లా సూపరింటెండెంటు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఇన్‌స్పెక్టర్ జనరల్ నల్లగొండ, వరంగల్లు, ఖమ్మం జిల్లాల్లో పర్యటించి అచ్చటి శాంతి భద్రతల పరిస్థితిని స్వయముగా తెలుసుకొంటారని చెప్పారు.

ఢిల్లీప్రాంతములో శీతాకాల వర్షాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ఈ తడవ ఆలస్యంగా అయినా ఢిల్లీ పంజాబ్‌లోని కొన్ని భాగాలు హిమాచల్ ప్రదేశ్ రాజస్థాన్‌లలో చురాబిలపు వర్షాలు కురువడం వల్ల కాలిపంట బాగా పండుతాయనే ఆశలు పెరిగాయి. శనివారమునాడు ఈ వర్షాలు పడినవి. ఆదివారముగూడా ఈవర్షాలు కురిసే సూచనలుఉన్నాయి. కాశ్మీర్ లోయలో నిన్నమళ్ళీ భారీగా మంచు కురిసింది. వారము దినాలలో మంచు కురవడం ఇది రెండవసారి.....

సోవియట్ చలనచిత్రోత్సవం

మార్చి, ఏప్రిల్ నెలల్లో నాల్గు కేంద్రాల్లో

న్యూఢిల్లీ, ఫిబ్ర 13

భారతదేశంలోని రష్యా రాయబార కార్యాలయం సహకారముతో భారత సమాచార ప్రసారశాఖవారు మార్చి-ఏప్రిలు నెలల్లో సోవియటు చలన చిత్రోత్సవం ఏర్పాటు చేస్తున్నారు. దీనివెంటనే రష్యాలో భారత చలన చిత్రోత్సవం ఏర్పాటవుతుంది.

ఈ ఉత్సవంలో 7 సోవియట్ ఫీచర్ ఫిలింలు, 7 షార్టులు ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనలు ఢిల్లీ బొంబాయి, హైదరాబాదు, లక్నోల్లో కూడా నిర్వహించబడుతాయి.

ఢిల్లీలో రెండు సార్లు స్వల్ప భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్ర 13

ఢిల్లీలో ఈ ఉదయం రెండు పర్యాయాలు స్వల్పంగా భూమి కంపించింది.

ఉదయం 7-48 లకు ఒకసారి, 8-30 కు మరోసారి ఢిల్లీలో భూకంపము జరిగింది. ఈ భూకంపానికి కేంద్రము 10 కిలో మీటర్ల దూరంలోనే ఉన్నట్లు వాతావరణ పరిశోధనా కేంద్రమువారు తెలియజేశారు.

ఆస్తికిగాని, ప్రాణాలకుగాని ఎట్టి నష్టమూ జరుగలేదు.

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74915

ప్రతిరోజు ఉ॥ 10.30 కు

ప్రత్యేక ఆట:

"రేచుక్క"

(తెలుగు)

తా॥ ఏన్ టి. రామారావు, అంజలి, రేల:ఏ, గిరిజ.

రేట్లు: 50 న. పై. రు. 1/-, రు. 1 40 మరియు 1.80.

18వ సంయుక్త వారం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

ప్రకాష్ గుల్బర్గా అమర్ వాయా జాల్నా

శారద-నాందేడ్

-విజయ రిలీజ్

నేడే చూడండి

ఆనంద్ గౌరి ఫిలిమ్స్ సమర్పించు

పద్మిని పిక్చర్స్:

కథా నాయకుడు కథ

(ఈస్టుమన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు

సంగీతం: కోదండపాణి

తా॥ యం. జి. రామచంద్రన్, నంబియార్, అంజాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.

రీగల్-ఖైరతాబాద్, హై

ఆటలు: 6-00, 9-30

-పూర్ణా రిలీజ్

4 వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్:

లోగుట్టు పెరుమాళ్ళు కెరుక

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

నిర్మాత: వై. వి, రావు

సంగీతం: కోదండపాణి

తా॥ శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు. 2-30, 6-00, 9-30

2 వ వారం:

మార్కండేయ- వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

13వ సంయుక్త వారం

నేడే చూడండి



సాగర్ అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

6 వ సంయుక్త వారం

సువర్ణా ఫిలిమ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: కోదండపాణి

తా॥ ఎన్. వి. రరిగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దీపక్ సెలెక్ట్

హైదరాబాద్ బొల్లారమ్

ఆటలు: 8-00, 6-15, 9-30

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

—ఎన్. ఎన్. ఎ. వి. రిలీజ్

నేడే చూడండి

కలర్ ఫీచర్ ఫిలిమ్స్ 102 వ చిత్రం

మైనాక్షికు మైనాడు

సర్వాంధ్ర ఆర్డర్ సుందరం & డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్ -వరంగల్

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్

అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్

-విడుదల నవయుగ

సెంట్రల్ రైల్వే విద్యుత్ శాఖ

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనికి డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు సీల్డుటెండర్లు కోరుచున్నారు. టెండర్లు 10-2-66 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు స్వీకరించి అదేరోజు సా॥ 3-0 గం॥ తెరువబడును.

వరుస సంఖ్య	వివరములు	టెండర్ నెం.	ధరావతు పైకం
(1)	సికింద్రాబాద్ లాన్సర్ బ్యారక్స్ వద్ద రెండంతస్తుల క్వార్టర్స్ పైప్ 5 యొక్క 24 యూనిట్లకు విద్యుత్ ఏర్పాట్లు.	SC/L/T2/ZOQ/66	రు. 600/-

టెండర్ డాక్యుమెంట్లు ప్రతికి రు 5/- (పోస్టల్ చార్జీలతో సహా) వగదు లేక మణియార్డరు ద్వారా (వాపసు యివ్వబడనట్టివి) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి 9-2-66 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు పొందవచ్చును.



సౌరాష్ట్రలో ఉన్న రాజకోట్ ఫొటోగ్రాఫ్ అండ్ ప్రొడక్షన్ ట్రెయినింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఒక నిపుణుడు. వృత్తులలో నిపుణులను తయారుచేసేందుకై ఇటువంటి 818 కేంద్రాలకు అమెరికా ఆర్థిక, సాంకేతిక సహాయంచేసింది.

ప్రభాత్ - హైదరాబాద్‌లో
సోమవారం నుండి గురువారం వరకు
ఉ॥ 11-00 గం.
ప్రత్యేక ఆటలు:
డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:
పెండ్లి పిలుపు
రా॥ ఎన్. టి. రామారావు, దేవిక, రాజశ్రీ, రేలంగి, గిరిజ, కన్నాంబ, సి. ఎస్. ఆర్., సూర్యకాంతం.

పుట్టకురుపును నిర్మూలించే వనమూలికలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

పుట్టకురుపు వ్యాధిని నిర్మూలించే వనమూలికలను కనుగొనడానికి ఉత్తర ప్రదేశ్‌లోని "తేలాయ్" మండలంలో అన్వేషణ జరుపటానికి నిర్ణయము జరిగింది.

1968 లో సోవియట్ నిపుణుల జట్టొకటి హిమాలయ పర్వత ప్రాంతంలో 18 వేల అడుగుల ఎత్తున వున్న

12వ సంయుక్త వారం



ప్రభాత్ (హైదరాబాద్)
ప్యారడైజ్ (సికింద్రాబాద్)
రోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30
రామా (వరంగల్)
అశోక్ (నిజామాబాద్)
శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)
శ్రీ కృష్ణమహాల్ - నాగార్జునసాగర్
-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

పొగాకు

మానవజాతి శత్రువా? లేక మిత్రమా?

నేటి సమాజంలో "పొగాకు" అంటే తెలియనివారుండరు. ఎందుకనగా యిది పట్టణములనుండి పల్లెల వరకు, ఇంటింటా వ్యాపించినది: గ్రామములలో రైతులు, చిన్నపిల్లలుకూడా దీని ఉపయోగమును తెలిసికొని యున్నారు కావున ఇంతటి వ్యాప్తమయిన యీ వస్తువు హానికరమా? లేకలాభకరమా? దీని చరిత్రయేమిటి? తెలిసికొనుట అవసరము.

ముఖ్యముగా "పొగాకు" మన భారతదేశమున పుట్టినదికాదు. పూర్వం ఆఫ్రికాలోని వనచరులు అజ్ఞానముతో పొగాకును ఉపయోగించెడి వారనివాడుక. ఐరుపా 15వ శతాబ్దములో ఇంగ్లండునందు "సర్ వాల్టర్ రాలే" అనువ్యక్తి మొట్టమొదట పైప్ ద్వారా పొగ త్రాగినాడట! అతని నోటినుండి వచ్చేపొగనుచూచి, అతని సేవకులు అతనికి నిప్పంటుకొన్నదని భావించి వెంటనే ఒకబాల్చీతో నీరుతెచ్చి తలపైనుండి బోసిరట! మొదట యిట్లువిచిత్రమును గల్గించు ఆవిష్కారవస్తువే, రానురాను ప్రపంచమంతట వ్యాప్తి చెందినది.

పవిత్రమైన మన భరతఖండమునకు విదేశీయులు తెచ్చిన అనేక దురలవాట్లతో పాటు యీ పొగాకును కూడ 17వ శతాబ్దములో (పోర్చుగీసువారు) తెచ్చిపెట్టిరి. దీనిని మొదట చాలామంది విరోధించినను. ఇహంగీరు లాంటి పాదుషాకూడా పొగ త్రాగిన

తావులలో సర్వే జరిపి పరిశీలనలు, మిత్రము ఎవో మూలికల్ని తీసుకు వెళ్ళారు. సోవియట్ యూనియనులోని ప్రయోగశాలల్లో జరిగిన వారి పరిశీలనలుఉత్సాహకరమైనఫలితాల్నే వెల్లడించాయి. దివ్యౌషధాలు అనదగిన సుమారు 25 వనమూలికలు ఈ ప్రాంతంలో విరివిగా లభించగలవని 1961 సర్వే విభాగంపయి మరొకసారి తెలాయ్ ప్రాంతంలో సర్వేజరపటానికి ప్రభుత్వం నిశ్చయించింది.

పీర్ పంజల్ ప్రాంతంలో కనుగొనబడిన వివిధ వనమూలికల్ని జమ్మూలోని ఔషధ పరిశోధనా కేంద్రము వారు పరిశీలించి తగు ప్రయోగాలు జరుపుతున్నారు. (యు-పి-యస్)

మొత్తం 18. విధములుగలవని 1967 వరకు జరిపిన శాస్త్ర పరిశోధనవల్ల తేలినది.

పొగాకుహాడుట- పరిణామములు

పొగాకు తోటలకు కావలా అవసరముండదు. అనగా; ఇది విషవస్తువైనందున ఏ పశువు కూడ ముట్టదు. ఎంతటి గొప్ప సర్పమైనా పొగాకుతోటలోనికి వెళ్ళదు! కేవలము ఒకవిధమైన కీటకముమాత్రం దీని ఆకుపైనవేసుకొని, తినగలదు. ఒకవేళ ఒలవంతముగా సర్పమును బట్టుకొని దాని నోటిలో పొగాకు కడ పెట్టినచో వెంటనే మరణించును!! అంటే "పొగాకు" ఎంతటి హానికరమో! గమనింపుడు.

1) పొగ త్రాగుటవల్ల:- దగ్గు, రక్త హీనత, హృదయ దౌర్బల్యము, మరియు పుంస్త్వ లోపము గల్గుటయే గాక, ఊపిరితిత్తులలో లేక గొంతులో "క్యాన్సర్" వ్యాధిని కూడ కలిగించవచ్చును. లేక మరణమైనను రావచ్చును.

(2) పొగాకు (జర్దా) తినుటవల్ల: కంఠము, నాలుక వెనుక భాగము, జీర్ణకోశము, హృదయములలో "కాన్సర్" కలుగును. రసరక్తాది సప్తధాతువులను క్షీణింపజేసి క్షయ, హృద్రోగము, లేక పక్షవాతము రాగలదు.

(3) ముక్కుపొడి (నస్యము) పీల్చుటవల్ల కండ్ల దృష్టి నశించును. మస్తిష్కమును బలహీన పరచును. జ్ఞాపకశక్తి నశించును. రక్తవాహినీ నాడులపై విషప్రభావము ప్రసరించి శరీరమును, లేక ఏదో ఒక అంగమును తెడగొట్టును.

అమెరికాలోని సుప్రసిద్ధ శాస్త్ర పరిశోధకులయిన డా॥ రైక్, డా॥ బోమవర్డు, ప్రొ॥ పాండి, ఇంగ్లండులోని డా॥ నికల్సన్, మరియు డా. రిచర్డు మొదలగువారు పొగాకును ఏ రూపములో వాడినను యీ క్రింది వ్యాధులను గలుగజేయునని నిర్ణయించిరి.

1 అజీర్ణము, 2 దగ్గు, 3 తలలో తిరుగుట, 4 జ్ఞాపకశక్తి లోపించుట, 5 ఉన్మాదము. 6 నిద్ర రాకుండుట, 7 దృష్టిలోపించుట, 8 అమాశయము చెడుట, 9 గుండెదడ, 10 ప్రమేహము, 11 పక్షవాతక్షయము, 12 రక్తదోషము 13 నరముల బలహీనత మొదలగు యితరములయిన అనేక వ్యాధులను కలిగించును.

పొగాకు ఉత్పత్తి-

భూసార నష్టము

ఏ భూమిలోనైతే "పొగాకును వేయుదురో అట్టి భూమిలో సహజమైన సారము నశించును. తిరిగి, పోషక పదార్థములయిన వడ్లు, గోధుమలు, జొన్నలు మరియు పప్పు దినుసులు ఆ భూమిలో సరిగా పండవు. అయినప్పటికిని యీ రోజులలో రయితులు, భూస్వాములు కేవలము "ధనార్జనయందాశ గలవారయి, లక్షలాది యెకరముల భూమి ఆహారపదార్థముల పంటకయి వినియోగించక, మానవజాతికి హానిని చేకూర్చు "పొగాకు" ను పండించుటకే వినియోగించుట దురదృష్టకరము; ఇందువల్ల మనకు తిండి కొరత, పశువులకు మేతలు సరిపోకుండుట మనము ప్రత్యక్షముగా అనుభవించుచున్నాము గదా! నేడు ఇట్లు ఆహార కొరత పెద్ద సమస్యగానున్నను, యీ పొగాకు పంటను తగ్గించుటవైపు, రైతులకు గాని ప్రభుత్వానికిగాని దృష్టి మరలకుండుట చాల విచారకరము.

ధనానాశము:

కేవలము బొంబాయి నగర-పరిసరములలో రోజు 1 కి; 6 లక్షల రూ॥ ల విలువగల పొగాకుఉపయోగిస్తుండును యీ అంచనా ప్రకారం, మొత్తము భారత దేశంలో, రోజు 1 కి; 4 కోట్ల రూ॥ ల విలువగల పొగాకు ఉపయోగింపబడును. ఒక రోజుకియింత నష్టమైన, ఒక్కొక్క సంవత్సరమునకెంత యగునో? ఊహించవచ్చును;

పొగాకుపై ఉత్పత్తి - వ్యాపార పన్నులద్వారా ప్రభుత్వమునకు సాలీనా 3 56 కోట్లనుండి 4.32 కోట్ల రూ॥ ల వరకు ఆదాయము వచ్చును. (సన్నాట్సు కలకత్తా. తేది: 20-6 59 నుండి; అంటే పొగాకు పంటవల్ల, (పన్నులవల్ల) ప్రభుత్వమునకు వచ్చు ఆదాయలోభముచే, మానవజాతికి ఎంతటిహానిని చేకూరునో! ప్రభుత్వము పరిశీలించుచున్నదా? ఒకవైపు పన్నుల మూలకముగా ఆదాయము వచ్చునని అల్పసంతుష్టి కలిగినను, పొగాకు (పండుటవల్ల-) వాడుటవల్ల వచ్చుచున్న హాయ, క్యాన్సర్ వ్యాధుల నివారణకయి వర్ధరచుచున్న ఆస్పత్రులు, ఔషధములు, డాక్టర్లు, వైద్య కళాశాలలు, పరిశోధనాలయములు మొదలగు వానికొరకు యెంత వ్యయమగుచున్నదో? బహుశా రెట్టింపు ఖర్చు అగుటలేదా?

ప్రభుత్వము, రైతులు కనీసం యిప్పటి ఆహార కొరత రోజుల్లోనయినా పొగాకు పంటను తగ్గించి, ఆహారధాన్యముల పంటకయి ఎక్కువ ప్రాధాన్యమిచ్చుట యెంతేని అవసరము.

పొగాకు అలవాటు-

నివారణోపాయములు

పొగ త్రాగుట (జర్దా) తినుట, ముక్కుపొడుము పీల్చుట కలవాటు అయిన వారికి యిది 24 గంటలు అవసర ముండును. ముఖ్యముగా ఈ అలవాటు 1 మల విసర్జన సమయమునను 2. భోజనానంతరము. 3. నిద్రనాపుట కొరకు, 4. కడుపు బరువు (ఉబ్బ



ఉస్మానియా విశ్వవిద్యాలయ లైబ్రరీ భవనములో ఈ నెల 11న హ్యూమన్ స్టడీ ఇన్‌స్టిట్యూట్ వార్షిక సభకు రాష్ట్రపతి ప్రధాన కార్యదర్శి శ్రీ కె-ఎస్- అనంతరామన్ ఐ-సి-ఎస్- ప్రారంభోత్సవము చేశారు-

యిబెయ్‌కు లక్షలాది చైనీయుల వలస

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

చైనా-భారత సరిహద్దు పొడవునా 250 మైళ్ళలోతట్టు ప్రాంతంలో కొత్త వలసలేర్పరచి లక్షలాది చైనీయులను అక్కడకు పెకింగు ప్రభుత్వం పంపుతోందని "వాషింగ్టన్ పోస్టు" పత్రికలో ప్రచురితమయిన ఒక వ్యాసం వెల్లడించింది. కాశ్మీరులో లడక్ నుంచిఅస్సాం

రము) గా నున్నపుడు, 5. ఎటుతోచక మనస్సు వ్యాకులత కెదినపుడు, 6. జలుబు, రొంపవలన బాధ కలిగినపుడును (పైన తెలిపిన మూడు రూపములలో నేదో ఒక విధముగా) తప్పని సరిగా బాధించును. వాడవలసి వచ్చుచుండును. పైన వివరించిన సమయాలలో వాడకున్నచో ఆయా సందర్భములలో జరుగవలసిన ప్రకృతి సహజములయిన శరీరకృత్యములు మానసిక సంకుచితత్వమువల్ల జరగకఆగినట్లయి ఆందోళన కెందుదురు. అనగా ఆలవాటునకు దాసుడయి తిరిగి అది లభించువరకు నిర్జీవునివలెనుండి ఏ పని చేయుటకు కూడ సమర్థుడు కాజాలకుండును ఇంతటి ప్రమాదకరమైన పొగాకువిషాచిని వదలుట అవసరమని మీరు ఇప్పటికయినా గుర్తించి యుందురు.

(1) మొట్టమొదట అలవాటుగల వ్యక్తి దానిలో నున్నదైదోషములను తెలిసికొని, నష్టములను గుర్తుంచుకొని తప్పక దీనిని వదలుకొనవలెను, ప్రబుద్ధమైన ఆత్మనిశ్చయముచేసి కొనవలెను. దీనిని (అనగా, పొగ త్రాగుట, తినుట, పీల్చుట) వదలుటవల్ల ప్రాణమేమి పోదుగదా? దీనిని ముట్టనే కూడదని, గట్టిపట్టుదల గల్గియుండవలెను.

(2) యీ అలవాటును వదలుటకు నిర్ణయించుకొన్నపుడు, వరుసగా రెండు రోజులు లేక కనీసము ఒక రోజైనా, ఉపవాసముండి, నిమ్మరసము, నారింజలేం బిత్తాయి పండ్లరసము ఎక్కువగా వాడవలెను. లేక మితంగా భోజనము చేయుచు పండ్లరసమును విశేషముగా పుచ్చుకొనుచుండవలెను.

(3) పై అలవాట్లను (విధములలో) విధిగా వాడనిదే కాలము గడవని పరిస్థితి గలవారుకూడ, క్రమక్రమముగా, రోజు రోజుకి తగ్గించుచు, దానిస్థానే, యీక్రింది యోగమును తయారుచేసికొని వాడవచ్చును:

(1) తినేసోపు = 10 తు॥ (2) జీలకర్ర = 10తు॥ (3) వాము = 5 తు॥ (4) సైంధవ లవణం = 10 తు॥ (5) పంచదార = సుమారు 5తు॥

పైనాలుగు చూర్ణముచేసి, 4, 5 నిమ్మపండ్ల రసములో ఒకరోజుంచి, బాగుగా రసం ఇగిరిపోవువరకు (పంచదారవేసి) ఉడికించి, తర్వాత ఒక డబ్బాలో ఉంచుకొని; అలవాటు (వ్యసనము) బాధించినపుడల్లా కొద్దిగా నోటిలో వేసికొన్నచో, పొగాకుయందు రుచి-వాసనలు క్రమముగా వదలిపోవును. అంతేకాక, ఇట్లు వాడుటవలన జీర్ణశక్తి వృద్ధియగును. కడుపు ఉబ్బరము బాధ, మలబద్ధకముకూడ నివారించును.

(4) పాలు, నెయ్యి విశేషముగా వాడుచుండవలెను- మాంస పదార్థములు తగ్గించవలెను-

(5) అన్ని వ్యసనములను హరింపజేయునది, భగవన్నామము కావున ప్రతిదినము భగవద్గీత, భాగవతము, మరియు రామాయణాది ఉద్గ్రంథములను తప్పక చదువుట ముఖ్యము వ్యసన మనిపించినపుడల్లా, దానిలోనున్న దోషములను జ్ఞప్తికితెచ్చుకొని, భగవన్నామమును స్మరించుట వల్ల కూడ, సాత్విక బుద్ధి వికసించి, పైయలవాటునుండి విముక్తి పొందవచ్చును.

పై విధముగా ప్రయత్నించి, పట్టుదలతో నిగ్రహించినచో, ఒకవారము, పదిరోజులలో పొగాకు వ్యసనము పూర్తిగా వదలిపోగలదు

మనకు శత్రురూపమైన "పొగాకు" అలవాటువల్ల కలుగు నష్టములను, దుష్పరిణామములను గమనించి, అత్యంత విశిష్టముగు మనజీవితమును సన్మార్గమునకు నడపించుటకయి, మానవత్వ ప్రియులు వెంటనే ప్రయత్నించి తమ అమూల్యమగు "జీవనశక్తిని రక్షించుకొందురుగాక.

లో ఈశాన్య సరిహద్దు ప్రాంతంవరకూ విస్తరించిఉన్న ఈప్రాంతానికి అప్పుడే దాదాపు 20 లక్షలమంది చైనీయులు పంపబడినారనీ, టిబెట్‌లో యిప్పుడు వలస ఏర్పరచుకున్న మొత్తం చైనీయుల సంఖ్య 50 నుంచి 80 లక్షల వరకూ ఉందనీ, వీరంతా జనసమ్మర్దం యెక్కువగాఉన్న చైనా రాష్ట్రాలకు చెందిన యువకర్షకులనీకూడా వ్యాసములో వివరించబడింది.

టిబెట్‌కు అధికసంఖ్యలో చైనీయులను తరలించడానికి రెండుకారణాలు ఉన్నాయని కూడా ఆ వ్యాసములో పేర్కొనబడింది. మొదటి కారణము టిబెట్ చుట్టూ చైనీయుల వలసలనేర్పాటుచేయడం ద్వారా టిబెట్‌కు తక్కిన ప్రపంచంతోగల సంబంధాలను పూర్తిగా తెగద్రెంపులు చేయడం టిబెటును పూర్తిగా చైనీయంచేయడం రెండవది చైనా-భారత సరిహద్దుపొడవునా తనఇష్టమొచ్చినప్పుడు ఉద్రిక్తతను పెంపొందించడం.

400 సంవత్సరాలనాటి గడియారం

పూర్తిగా కొయ్యతో చేయబడిన కళాఖండం

హోమ్‌బర్గు, ఫిబ్రవరి 18

అతి పురాతనమైన గడియారము నేటికీ చెక్కుచెదరకుండా నిలబడింది, నిముషముకూడా వ్యత్యాసంలేకుండా సరిగా కాలాన్ని సూచిస్తున్నది.

అయితే నాలుగు శతాబ్దాల కాలములో అది, అన్నస్థానమునుండి ఎటూ కదలకపోయినా, అందరూ మరచిపోయిన అమూల్యవస్తువే అయింది. ఈ మధ్యనే స్థానిక ప్రతికలవారు దుమ్ము ధూళితో నిండి ఉన్న ఆ పురాతన శిల్ప కళాఖండాన్ని హోమ్‌బర్గు పురావస్తుశాలలో కనుగొన్నారు. క్రిస్టమస్ బహుమతిగా ప్రత్యేక వ్యాసముద్వారా ప్రజలకు పరిచయం చేశారు అంతే, దేశము నలుమూలల నుండి, పురావస్తుశాల డైరెక్టర్లు, చరిత్రకారులు, శిల్పకళాఖండాల్ని ప్రజలకు అమ్మేవర్తక సంస్థలు, కళాప్రియులు, ఎగబడ్డారు.

ఈ గడియారము పూర్తిగా కొయ్యతో చేయబడి ఉంది. అందమైన రంగుల్తో కంటికింపుగా చిత్రీకరించారు. గడియారాన్ని ఎటు తిప్పినా లైబిలు మూర్తులు, హోమ్‌బెర్గు చరిత్రకు సంబంధించిన విచిత్రమైన ఘట్టాలు, వ్యక్తులు కన్పిస్తారు. ప్రతి పావుగంటకూ, గంట: ఒక దేవకన్య మూర్తిగంటలుకొడుతుంటే అరగంటలు వినిపించగానే, గడియారం ముందు భాగములోని 12 మంది క్రీస్తు అనుచరులూ, మధ్యభాగములో ఉన్న క్రీస్తు చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. అదే సమయములో చక్రవర్తి హెన్రీ డబ్బుతో నిండుగా ఉన్న తన సంచిని పైకెత్తి చూపుతాడు.

ఈ గడియారాన్ని ఎప్పుడు నిర్మించిందీ తెలియదుకాని 16వ శతాబ్ది మధ్య కాలములోనిదని మాత్రము చరిత్ర స్పష్టము చేస్తుంది. 1578లో అన్నివిధాలా దీన్ని పోలిన మరో గడియారాన్ని హోబర్గు నివాసి అయిన అడిస్ వుల్ఫ్ ముల్లర్ యాత్రార్థిగా రోమ్ వెళ్ళి పోప్‌ను సందర్శించి, ఆ గడియారాన్ని బహూకరించాడు. ఆ గడియారాన్నితయారు చేయటములో గల పనితనాన్ని, సిద్ధాంతాన్ని పోప్ మెచ్చుకొని అతడికి 50 గిల్డర్లు బహూకరించాడు. 50 గిల్డర్స్ అంటే అరవలలో కుబేరులు మన్నమాట-

పోప్ ప్రశంసల్ని, బహుమానాల్ని అందుకొని రావటముతో, ఉల్ఫ్ ముల్లర్ తన గ్రామవాసుల ఈర్ష్యా ద్వేషాలకు కారణమయ్యాడు. వారతడ్ని పలువిధాలా బాధించసాగారు. ఈ విషయము విన్న పోప్ ఉల్ఫ్ ముల్లర్‌కు రక్షణ ఇవ్వవలసిందంటూ హోమ్‌బెర్గు చర్చిఅధికారులకు వ్రాశాడు నేటికీ ఆ జాబు హోమ్‌బెర్గులో ప్రభుత్వ పురావస్తుశాలలో ఉంది-

నేటికీ చెక్కు చెదరకుండా నిలచి ఉన్న ఆ గడియారాన్ని ఉల్ఫ్ ముల్లర్ తయారుచేసి ఉంటాడని అంటారు-

శ్రీ గోపీచంద్

(శివ పేరిశర్మగారు)

ఆంగ్లభాషా ప్రభావంవల్లనూ తెలుగుకు కారంతో నర్కుగా వ్రాసేవారిలో గోపీచందుగారు ఒకరు. ఇదికూడా వారి రచనలలోని వైశిష్ట్యమని భావించవచ్చు.

సాహితీవేత్తల జీవిత చరిత్రలు చదివేటప్పుడు వారికుండే చిన్న చిన్న అలవాట్లు తెలుసుకోవాలని కుతూహలంగా ఉంటుంది. చార్లెస్ డికెన్సు తన వృద్ధాప్యంలో ఏదైనా వ్రాయాలనుకొంటే, లోగడ తాను ఎక్కడ వ్రాశాడో, అచ్చటవున్న బల్లనూ, కుర్చీని తప్పని సరిగా ఉపయోగించే వాడట! ఎమిలీజోలా తన టేబుల్ మీద ఒకానొక చిత్రపటం కనిపిస్తూ వుంటేనేగాని ఏమీ వ్రాయకలిగే వాడుకాదట! బాకీలు అధికమై, అప్పులవాళ్ళు వెంటపడితేనేగాని డాస్టవస్కీకి వ్రాయడానికి వేడివుట్టేది కాదట! చక్కని చిత్రపటాలతోనూ, ఉత్తమగ్రంథసంచయంతోనూ, సుగంధ పుష్పాలతోనూ అలంకరించబడిన గదిలో ఏకాంతంగా కూర్చుంటేనే తప్ప చెకోవ్‌కు కథ నడిచేది కాదట! బాల్జాక్ వ్రాతకోతలన్నీ రాత్రి పన్నెండు గంటలతర్వాతనే మొదలెట్టేవాడట! మాక్సింగోర్కి తెల్లవార్లూ గంటంలో దీపం పెట్టుకొని వ్రాస్తూ ఉండేవాడట! వ్రాసేటప్పుడు తుమ్పు పడితే, రవీంద్రనాథ టాగూర్‌కు మరి కలం నడిచేది కాదట! శరత్‌బాబు లబ్ధిప్రతిష్ఠుడైన తరువాత వ్రాయడానికెప్పుడూ విలువైన కాగితాలనే ఉపయోగిస్తూ ఉండేవాడట! ఇదే విధంగా గోపీచందుగారికి కూడా కొన్ని అలవాట్లు లేక పోలేదు. ఏనవల వ్రాయడానికి పూనుకొన్నా ఆయన చెప్పడం. భార్య వ్రాయడం రివాజు.

గోపీచందుగారి ఇంటికి అనేకమంది ప్రసిద్ధ కవులూ, ప్రఖ్యాత సంపాదకులూ, సినిమా నటులు వస్తూ వుండేవారు. వారినందరినీ అతిథి మర్యాదలతో సత్కరించేవారు. ఇంటికివచ్చిన వారితో గంటల కొద్దీ సంభాషణలు జరుపుతూ ఉండేవారు. అవకాశం లభించినప్పుడు భగవద్ధ్యానంలో నిమగ్నులయ్యేవారు. ఏనోరకాల అనుభూతులను పొందేవారు. రాను రాను గోపీచందుగారు ఈలోకానికి సంబంధించిన వ్యక్తిగావుండేవారు కాదు. ధనార్జన విషయం వారిని పేమాత్రంబాధ పెట్టేదికాదు. ఆర్థిక స్తోమత కలిగివుండటంవల్ల ఎప్పుడూ ఏదో ఒక పుస్తకము చదువుకోవడము, వ్రాసుకోవడం చేస్తూ వుండేవారు,

గోపీచందుగారి కంటే లౌకిక వ్యవహారాలలో వారి ధర్మపత్ని శకుంతలాదేవిగారికే బాగా తెలుసు. అందుచేత ఆయన గృహ వ్యవహారాలలో ఎంతమాత్రం జోక్యం చేసుకొనేవారు కాదు. ఇంటిలో ఫలానా వస్తువుండీ, లేనిదీ ఆయన పట్టించుకొనేవారు కాదు, ఆ మె అతిసేర్పుతో ఏలోటూ రాకుండా సంసారాన్ని చక్కదిద్దుకొని పోతున్న ఉత్తమ ఇల్లాలు.

జీవితాన్ని సర్వతోముఖంగా శోధించి, మథించి, అనుభవించిన పూర్ణ పురుషుడాయన. ఆకాశమంతటి విశాలమైన వ్యక్తిత్వం కలిగిన మరపురాని మహా మనీషి ఆయన.

అయితే ఉట్సుముల్లర్ పోప్ బహూకరించినదాని ప్రతి ఏమైనదో తెలియటం లేదు. ----- (యు-పి-ఎస్-)

కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు
ఫోన్ నెంబరు 42262
హైదరాబాదు, ఫిబ్ర 12

మిరపకాయలు	180-00	280-00
ఉలిగడ్డ	1-00	20-00
చింతపండు	90-00	200-00
నువ్వులు	150-00	175-00
కుసుమలు	95-00	100-00
ఆముదాలు	100-00	105-00
పేరుశనగపప్పు	188-00	190-00
ధనియాలు	225-00	245-00
ఎల్లిపాయలు	35-00	60-00
పసుపుగోల	90-00	130-00
పసుపుకాడి	85-00	100-00
ఉలవలు	64-00	65-00
బెంము	38-00	8-00
తయిదలు	66-00	67-00
కందులు పె॥	78-00	83-00
కందులు చి॥	68-00	72-00
పెసళ్ళు	80-00	83-00
మినుములు	75-00	81-00

నేటి రాత్రి
ఎస్. ఎస్. ఐ. ఫిల్మ్స్:
సాజ్ ఔర్ ఆవాజ్
(ఈస్టుమన్ కలర్)

తా॥ జాయ్‌ముఖర్జీ, సైరాబాను, కన్హయ్యలాల్, నిరంజన్ శర్మ, సింధు, అసిత్‌సేన్, లీలామిశ్ర, సలిలా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ (మేటిదర్శకుడు)
సంగీతం: నౌషాద్ (సంగీతనిధి)

రాయల్ హైదరాబాదు
ఆషా హైదరాబాదు
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

నటరాజ్ - సికింద్రాబాదు
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Editedprinted and published by N. Narothama Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad